ఈనాడు
కృష్ణా
గురువారం 24 ఆగస్టు 2017 16 పేజీలు



జిల్లా పరిషత్ సీఈవోగా శ్రీదేవి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా కె.శ్రీదేవి నియమితులయ్యారు. గతంలో గుంటూరు జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిణిగా పనిచేసిన ఆమె ప్రస్తుతం బాపట్లలోని విస్తరణ శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. కృష్ణా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పోస్టు గత కొద్ది నెలలుగా భర్తీ చేయకపోవడంతో ఇన్‌ఛార్జి అధికారులే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్.వి.వి.సత్యనారాయణ ఇన్‌ఛార్జి సీఈవోగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల సీఈవోల నియామకంలో భాగంగా ఎట్టకేలకు జిల్లాకు సీఈవోగా శ్రీదేవిని నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి జవహర్‌రెడ్డి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.



ధర తగ్గేలా చూడమ్మా..!

- అంతరాలయ దర్శనం లేక భక్తుల్లో అసంతృప్తి
- ధర తగ్గించాలని ఏడాదిగా విజ్ఞప్తులు
- ముఖ్యమంత్రి వద్దకు వెళ్లనున్న దుర్గగుడి టిక్కెట్ల అంశం

2లో

అందని శుద్ధజలం

పాచిపట్టిన నీరు.. పట్టించుకోవాలి మీరు..

అవస్థల్లో జనం



రంగు మారి దుర్వాసన కొడుతున్న నీళ్లు.. పనికిరాని పథకాలు పాచిపట్టి పాడైన ఫిల్టర్ బెడ్లు.. పట్టించుకోని పంచాయతీ అధికారులు.. తప్పు మీదంటే మీదని వాదులాడుకోవడం తప్పితే ప్రజలకు రక్షిత మంచినీరు అందించడంలో అటు పాలకులు.. ఇటు అధికారులు విఫలమయ్యారు. వర్షాలు కురుస్తున్నాయి. వ్యాధులు ముసురుతున్నాయి. ఇలాంటి ఈ సమయంలో మురుగుపట్టిన నీటిని తాగి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు..

న్యూస్‌టుడే,గొడుగుపేట (మచిలీపట్నం)

ప్రజలకు సురక్షితనీరు అందించేందుకు ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో రక్షితనీటి పథకాలు ఏర్పాటు చేసింది. పర్యవేక్షణలేకపోవడంతో అవి అలంకారప్రాయంగా మారుతున్నాయి. కొన్నిచోట్ల వచ్చేనీరు కూడా రంగు మారిపోతోంది.

జిల్లాలో పరిస్థితి.. : జిల్లావ్యాప్తంగా గ్రామాలవారీగా 2,150 రక్షిత నీటి పథకాలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా శుద్ధ జలం మాటే లేదు. ఏ ఊళ్లో చూసినా రక్షిత పథకం, ఆపక్కనే ఫిల్టర్ బెడ్లు, సంపు, పంప్‌హౌస్‌లు కనిపిస్తాయి. వాటి వల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయింది. పథకాలను 15రోజులకోసారి శుభ్రపరిచి క్లోరినేషన్ చేయించాలి. ఆ దిశగా ఎక్కడా అమలు కావడం లేదు. చెరువు నుంచి నీటిని ఓవర్ హెడ్‌ట్యాంకుకు ఎక్కించి నేరుగా గ్రామాలకు వదిలేయడం తప్ప ఎక్కడా శుద్ధి చేయడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పథకాల నుంచి నీళ్లు వదులుతున్నా ఎవ్వరూ తాగడం లేదు.


పడకేసిన ఫిల్టర్‌బెడ్లు

రక్షితనీటి పథకాల ద్వారా నీరు అందించే క్రమంలో ఫిల్టర్‌బెడ్లది కీలకపాత్ర. నీటిని శుద్ధిచేసే వీటిని పట్టించుకోక పోవడంతో అన్నీ పాడైపోతున్నాయి. అక్కడక్కడ ఒకటి రెండు పంచాయతీల్లో

(మిగతా 2వ పేజీలో)



సురక్షిత జలం జనానికి అందించేందుకు ప్రభుత్వం రూ.30 లక్షలతో పథకం ఏర్పాటు చేసింది. చివరి దశలో పైపులైన్లు వేయకుండా వదిలేసింది.. గూడూరు మండలం మల్లవోలులో నీటి పథకం దిష్టిబొమ్మలా మిగిలిపోయింది..



కృత్తివెన్ను మండలం సీతనపల్లి పథకం నుంచి పాచిపట్టిన నీరు సరఫరా అవుతోంది.. అసలే తీర ప్రాంతం. ఎలాంటి రోగాల బారిన పడాల్సి వస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు.



పెడన మండలం చేవెంద్రలో గుర్రపుడెక్కతో నిండి దుర్వాసన వస్తున్న చెరువు



ఎదురుచూపులు

న్యూస్‌టుడే–కలెక్టరేట్

- అక్రమార్జన కోసం వక్రమార్గాలు
- మెరిట్ జాబితాలోనే మెలికలు
- కలెక్టర్ దృష్టి సారించినా కాలయాపనే
- బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి వీడని గ్రహణం

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి గ్రహణం పట్టింది. గడచిన ఆర్థిక సంవత్సరాంతానికి ముగియాల్సిన నియామక ప్రక్రియ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇంకా పూర్తికాని పరిస్థితి నెలకొంది. ఖాళీల భర్తీకి సంబంధించిన విభాగాల్లోని కొందరి వ్యక్తిగత స్వార్థాలను అక్రమాదాయ వనరుగా మార్చుకొనే క్రమంలో ప్రథమంగా విడుదల చేసిన మెరిట్ జాబితాలో అనర్హుల పేర్లు కూడా జతచేసి మరో జాబితాను తెరపైకి తీసుకొచ్చారన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ విచారణకు ఆదేశించి వారాలు గడుస్తున్నా నియామకాల విషయంలో ఇంకా అడుగు ముందుకు పడకపోవడం అభ్యర్థులను ఆవేదనకు గురిచేస్తోంది.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలంటూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు ఈ ఏడాది జనవరిలో జిల్లాలోని వివిధ శాఖల్లో ఉన్న ఖాళీల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. దాదాపు తొమ్మిది ప్రభుత్వ విభాగాల్లోని గ్రూప్-4కు సంబంధించిన ఖాళీలు 13 ఉన్నట్టు గుర్తించారు. జిల్లా పరిషత్, అగ్నిమాపక శాఖ, ఖజానా, కో-ఆపరేటివ్ జాయింట్ రిజిస్ట్రార్, దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం, మచిలీపట్నం పురపాలక సంఘం, వైద్య, తదితర శాఖల్లో ఖాళీలను భర్తీ చేసే నిమిత్తం దరఖాస్తు విధానంపైనే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆధార్ నెంబరు అనుసంధానం చేశాకే దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన మహిళా అభ్యర్థులకు ఇబ్బందికరం అయ్యింది. వివాహితల ఇంటిపేరు ఆధార్‌లో ఒక రకంగా విద్య, వయసు ధ్రువీకరణ, తదితర పత్రాల్లో మరో రకంగా ఉండే కారణంతో వారు అనర్హులు అవుతున్న విషయాన్ని అప్పటి కలెక్టర్ దృష్టికి

(మిగతా 2వ పేజీలో)



టంగుటూరి ప్రకాశంపంతులు 146వ జయంతి సందర్భంగా బుధవారం విజయవాడ ఘంటసాల ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలోని ఓ దృశ్యం

పాచిపట్టిన నీరు.. పట్టించుకోవాలి మీరు..

(మొదటిపేజీ తరువాయి)

సర్పంచుల చొరవతో మరమ్మతులు చేపడుతున్నా ఎక్కువ శాతం ఫిల్టర్‌బెడ్లు అధ్వానంగా మారాయి. వాటి నిర్వహణ భారంగా భావించిన పంచాయతీ పాలకులు పట్టించుకోవడం వదిలేశారు. బోర్లువేసి నీటిని అందిస్తున్నారు. జిల్లాలోని 970 పంచాయతీల్లో మెజారిటీ పథకాలు ఇదే విధంగా తయారయ్యాయి.

❖ పెడన మండలంలో చేవెంద్ర, నడుపూరు, చెన్నూరు తదితర గ్రామాల్లో పథకాల ఫిల్టర్‌బెడ్లు పాడైపోయాయి.

❖ గూడూరు మండలంలోని గూడూరుతోపాటు నారికేడలపాలెం, మద్దిపట్ల, రామన్నపేట తదితర గ్రామాల్లోని ఫిల్టర్‌బెడ్లు మూలకు చేరాయి.

❖ బంటుమిల్లి, కృత్తివెన్ను, ముదినేపల్లి, కైకలూరు, మండవల్లి, కలిదిండి తదితర మండలాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఏటా మరమ్మతుల పేరిట రూ. లక్షలు వెచ్చిస్తున్నారు. నిధులు ఎటు వెళ్లిపోతున్నాయో ఏమోగాని పిల్టర్‌బెడ్లు మాత్రం అక్కరకు రావడం లేదు.

❖ చెరువుల పరిస్థితి కూడా అంతే..

❖ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు రక్షితనీటి పథకాలకు అనుబంధంగా 300 వరకు చెరువులు ఉన్నాయి. వీటిలో ఎక్కువ శాతం తూడు, గుర్రపుడెక్కతో నిండిపోయాయి.

❖ పెడన మండలంలోని చేవెంద్ర చెరువు గుర్రపుడెక్కతో నిండి దుర్వాసన వెదజల్లుతుంది. నడుపూరు, కొంగంచర్ల, లంకలకలవగుంట తదితర గ్రామాల్లోని చెరువుల పరిస్థితి కూడా అంతే.

❖ బందరు మండలంలోని తాళ్లపాలెం, పెదపట్నం, కానూరు, చిట్టిపాలెంతోపాటు పలు చెరువులు అధ్వానంగా మారాయి.

❖ గూడూరు మండలంలోని కంకటావ, గూడూరు రామన్నపేట, బంటుమిల్లి మండలంలోని పలు చెరువులు, కృత్తివెన్ను మండలంలో పెదచందాల, గరిశపూడి, లక్ష్మీపురం, నిడమర్రు, దోమలగొంది తదితర ప్రాంతాల్లోని చెరువులు మురుగుకంపు కొడుతున్నాయి.

❖ కైకలూరు, ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి మండలాల్లోని పలు గ్రామాల్లో చెరువులు అధ్వానంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కిట్టు వాడితే ఒట్టు

సరఫరా అయ్యే నీటిని పరీక్షించి ప్రజలకు శుద్ధజలం సరఫరా చేసేక్రమంలో ప్రతి పంచాయతీకి కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లలో నీటి నాణ్యత, పీహెచ్ విలువ తదితర అంశాలను పరీక్షించి అనంతరం నీటిని విడుదల చేయాల్సి ఉంది. జిల్లాలోని అన్ని పంచాయతీలకు రూ. లక్షలు వెచ్చించి కిట్లు పంపిణీ చేసి వాటి వినియోగంపై పంచాయతీ సిబ్బంది, కార్యదర్శులకు శిక్షణ అందించారు. వీటి నిర్వహణపై కార్యదర్శులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, డ్వాక్రా మహిళలతో కలిపి కమిటీలు కూడా వేశారు. కమిటీలు ఉన్నాయో లేవో కూడా తెలియని పరిస్థితి. పంచాయతీలకు పంపిణీ చేసిన కిట్లు అన్నీ అటకెక్కాయి. కొన్ని ప్రాంతాల్లో కిట్లు వినియోగించకుండానే పాడైపోతే చాలా ప్రాంతాల్లో కాలంచెల్లిన మందులే దర్శనమిస్తున్నాయి.



బందరు మండలం బుద్దాలపాలెంలో పాడైపోయిన నీటి పరీక్షల కిట్టు

సామూహిక పథకాల ఆదరవు

జిల్లాకేంద్రమైన మచిలీపట్నం నియోజకవర్గంతోపాటు పెడన పట్టణాలు కలిపి రెండు పురపాలక సంఘాల్లో 110 గ్రామాలకు తరకటూరు సామూహిక రక్షితనీటి పథకమే ఆధారం. ఇక్కడి నుంచి నీరు సరఫరా అవుతున్నా ప్రస్తుతం మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో పైపులైను మరమ్మతులు కారణంగా అంతంత మాత్రంగా వస్తోంది. శివారు ప్రాంతాలకు నీరు అందక ప్రజలు వర్షాకాలంలోనే తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తరకటూరు సామూహిక పథకంతోపాటు బంటుమిల్లి మండలంలో మల్లేశ్వరం, కృత్తివెన్ను మండలంలో సీతనపల్లి, పెడన మండలంలో ఉప్పలకలవగుంట లాంటి సామూహిక రక్షిత నీటి పథకాలు జిల్లావ్యాప్తంగా 38 ఉన్నాయి. వీటి ద్వారా సరఫరా అయ్యే నీటిని మాత్రమే ప్రజలు తాగుతున్నారు.

ప్రజల ఆందోళన..

కృత్తివెన్ను మండలంలోని సామూహిక రక్షితనీటి పథకం తప్ప మిగిలిన 14 పథకాలు అలంకారంగా మారాయి. కొన్ని రోజులుగా కృత్తివెన్ను, గుడిదిబ్బ, సీతనపల్లి తదితర గ్రామాల్లోని పథకాల నుంచి పసర్లు కక్కిన నీరు సరఫరా అవడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

❖ పెడన మండలంలో 24 పంచాయతీలు ఉండగా ఉప్పలకలవగుంట సామూహిక రక్షిత నీటి పథకం నుంచి వచ్చే నీరు తప్ప మిగిలిన గ్రామాల్లో మిగిలినవి అలంకారంగా మారాయి. ఆయా పథకాల ద్వారా సరఫరా అయ్యేనీటిని ప్రజలు తాగడం లేదు. ఎక్కువశాతం తాగునీటి బావులపైనే ఆధారపడుతున్నారు.

❖ గూడూరు మండలంలో 27 పంచాయతీలు ఉండగా అన్ని గ్రామాల్లో పథకాలున్నా ఉపయోగం లేదు. పలు గ్రామాల్లో ఫిల్టర్ బెడ్లు పాడైపోవడంతో బోర్ల ద్వారా తాగునీరు అందిస్తున్నారు.

❖ ముక్కొల్లులో రూ.9 కోట్లతో సామూహిక రక్షిత నీటి పథకం నిర్మించినా ఇంతవరకు ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.

❖ బందరు మండలంలోని గుండుపాలెంలో రూ.30 లక్షలు వెచ్చించిన నిర్మించిన పథకం అలంకారంగా మిగిలిపోయింది. తరకటూరు సామూహిక పథకం నుంచి నీటిని సరఫరా చేసే పైపులైన్లలో లీకేజీలు ఏర్పడటంతో శివారుకు నీరు అందడం లేదు. పల్లెతాళ్లపాలెం తదితర ప్రాంతాల్లో మురుగునీరు వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు.

❖ బంటుమిల్లి మండలంలోని 21 పంచాయతీల్లో మల్లేశ్వర పథకం మినహా మిగిలిన గ్రామాల్లోని మిగతావి అధ్వానంగా తయారయ్యాయి. కైకలూరు, ముదినేపల్లి, తదితర మండలాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

ఎలా తాగాలి

కొన్ని రోజులుగా మురుగు నీరు సరఫరా అవుతోంది. నీళ్లన్నీ దుర్వావాసన వస్తున్నాయి. తరచుగా ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నా పట్టించుకోవడం లేదు. మురుగునీళ్లు తాగి రోగాలపాలైతే మమ్మల్ని ఎవరు పట్టింకుంటారు. ఈ నీరు తాగాలంటేనే భయమేస్తుంది. డబ్బులు వెచ్చించి కొనుక్కొని తాగలేం. తక్షణం స్పందించి శుద్ధజలం అందించేలా చర్యలు తీసుకోవాలి. – వర్ధనపు భాగ్యమ్మ, గుడిదిబ్బ

పంచాయతీలే పట్టించుకోవాలి:

గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు నిర్మించడం వరకూ గ్రామీణ నీటి సరఫరా విభాగం బాధ్యత తీసుకుంటుంది. ఆ తర్వాత పంచాయతీలే వాటిని పర్యవేక్షించుకోవాలి. పంచాయతీలు పట్టించుకోకపోవడంతో కొన్ని చోట్ల పథకాలు పనిచేయకపోవడం వాస్తవమే. అయినా శాఖాపరంగా చర్యలు తీసుకొని పథకాల ద్వారా శుద్ధ జలాలు అందించేలా కృషి చేస్తాం. ఫిల్టర్ బెడ్ల పర్యవేక్షణ కూడా పంచాయతీలదే. –శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్.ఇ.

ధర తగ్గేలా చూడమ్మా..!

ఈనాడు, అమరావతి

దుర్గగుడి అంతరాలయ దర్శనం అందరికీ అందుబాటులోనికి రావాలంటే ఖచ్చితంగా టిక్కెట్టు ధరను తగ్గించాల్సిన అవసరం ఉంది. భక్తులంతా ముక్తకంఠంతో ఇదే కోరుకుంటున్నారు. గత ఏడాదిగా టిక్కెట్‌ధర పెంచిన నుంచి అంతరాలయ భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఆలయ అధికారులు చెబుతున్నట్టుగా.. టిక్కెట్టు ధర తగ్గిస్తే ఆదాయం పడిపోవడం జరగదు. రూ.300 టిక్కెట్ ధర ఉండడంతో అంతరాలయంలోనికి వెళ్లలేక.. దూరం నుంచే అమ్మవారిని దర్శించుకుని వెనుదిరుగుతున్న భక్తుల సంఖ్య నిత్యం వేల సంఖ్యలో ఉంటోంది. కేవలం దసరా, భవానీదీక్షలు, పుష్కరాలు వంటి వేడుకల సమయంలోనే రూ.300 ధరను టిక్కెట్‌గా నిర్ణయించేవాళ్లు. ఆ సమయంలోనూ పరిమితంగానే వీటిని కొని దర్శించుకునేవాళ్లు ఉండేవారు. రూ.వంద టిక్కెట్ ధర ఉన్నప్పుటి కంటే.. రూ.300 పెంచిన తర్వాత అంతరాలయం భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ప్రస్తుతం టిక్కెట్ ధరలు తగ్గించాలంటూ దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి మన్మోహన్‌సింగ్ దగ్గరకు వ్యవహారం చేరడంతో.. దీనిపై తుది నిర్ణయం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే ఉండబోతోంది. ఆలయ అభివృద్ధి, భక్తులకు వసతులు, కాటేజ్‌ల నిర్మాణం సహా పలు విషయాలపై ఇప్పటికే పాలకమండలి సభ్యులు, ఈవో సూర్యకుమారి కలిసి ముఖ్యకార్యదర్శి వద్ద చర్చించారు. ఎలాగైనా దసరా లోపు ప్రధానంగా టిక్కెట్ ధరను తగ్గించే విషయంపై పాలకమండలి సభ్యులు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరించనున్నట్టు ముఖ్యకార్యదర్శి తెలిపారని పాలకమండలి ఛైర్మన్ గౌరంగబాబు తెలిపారు. ముఖ్యమంత్రిని సైతం ఈ విషయంలో కలవనున్నట్టు పాలకమండలి సభ్యులు పేర్కొన్నారు. అవసరమైతే ఆలయానికి అవసరమైన నిధుల సమీకరణకు తాము ముందుంటామని, కానీ.. భక్తులకు ఇబ్బందికరంగా మారిన టిక్కెట్ల విషయంలో మాత్రం పట్టువిడవాల్సిన అవసరం ఉందన్నారు.

కనీసం ఒక్క కాటేజీ లేదు.. : భక్తులకు సకల వసతులు ఉన్న తిరుపతిలోనే టిక్కెట్ ధర రూ.300 ఉంది. అలాంటిది భక్తులకు కనీస వసతులు లేని దుర్గగుడిలోనూ అదే స్థాయిలో టిక్కెట్ ధరను నిర్ణయించడం సరైన నిర్ణయం కాదు. కనీసం ఆలయానికి వచ్చి ఒక రోజు ఉందామన్నా.. ఒక్కటంటే ఒక్క కాటేజీ లేదు. నగరంలోని హోటళ్లలో ఉండాల్సిందే తప్ప.. మరో ఆధారం లేదు. ఇలాంటి సమయంలో భక్తులను మరింత ఎక్కువ వచ్చేలా చేయాలంటే.. అన్ని రకాలుగానూ వారికి సౌకర్యంగా ఉండేలా చూడాలి. అంతే తప్ప ఆలయానికి ఆదాయం లేదనే సాకుతో.. ఒకేసారి రెండు రెట్లు భారం మోపడం వల్ల ఫలితం ఉండదు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పూర్తయి, భక్తులు స్వేచ్ఛగా వచ్చి ఉండేందుకు వసతులు కల్పించాక.. అవసరమైతే ఒక రూ.50 ధర పెంచినా ఎవరూ బాధపడరు. ఇప్పటికైనా.. ఆలయ అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆలయానికి ఆదాయం పెంచే మార్గాలు అనేకం ఉన్నాయి. పక్కా వాణిజ్య ప్రాంతాలలో ఆలయానికి ఉన్న భూములను సక్రమంగా వినియోగించుకోగలిగితే.. ఇలా భక్తులపై భరించలేని భారం మోపాల్సిన అవసరం ఉండదు.

ఎదురుచూపులు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకువెళ్లారు. ఆయన ఇబ్బంది లేకుండా చూస్తామన్న హామీ ఇచ్చారు. ఉన్న కొద్ది పోస్టులకు వందలాది మంది దరఖాస్తు చేసుకోగా అర్హతలను బట్టి ఒక్కో కేటగిరీకి 80 మంది చొప్పున దాదాపు 720 మందిని అర్హులుగా తేల్చారు. వాస్తవానికి అభ్యర్థుల ఎంపిక, నియామకం వంటి ప్రక్రియ రెండు నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. జిల్లాతో పాటు బ్యాక్‌లాగ్‌ల భర్తీకి జనవరిలోనే నోటిఫికేషన్ విడుదల చేసిన పొరుగు జిల్లాల్లో దాదాపు మూడు నెలల వ్యవధిలో నియామకాలు కూడా పూర్తయ్యాయి. జిల్లాలో అప్పటి కలెక్టర్ బాబు.ఎ బదిలీ అయి వెళ్లిపోతున్న సమయంలో ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఎంపిక కాని అభ్యర్థులు, వారు ఎంపిక కాకపోవడానికి కారణాలు తెలియచేస్తూ మరో జాబితాను కూడా విడుదల చేశారు. సదరు జాబితాలను జిల్లా వెబ్‌సైట్‌లో ఉంచారు.

కలెక్టర్ బదిలీతో మారిన రంగం

గడచిన ఏప్రిల్‌లో మెరిట్ జాబితాను విడుదల చేసిన కలెక్టర్ బాబు బదిలీ అయ్యారు. లక్ష్మీకాంతం కొత్త కలెక్టర్‌గా నియమతులయ్యారు. దీన్ని అవకాశంగా తీసుకొని అక్రమార్కులు దొడ్డిదారిన ఉద్యోగాలు దక్కించుకునేందుకు వ్యూహరచనకు తెరతీశారు. కలెక్టర్ విడుదల చేసిన మెరిట్ జాబితా జిల్లా వెబ్‌సైట్ నుంచి కనుమరగవడం అందులో భాగమేనన్న అనుమానాలకు కారణమయ్యాయి. అనర్హుల జాబితాలో ఉన్న పేర్లు మెరిట్ జాబితాలో చేరాయి. సహజంగా విద్యార్హత విషయంలో పది, ఇంటర్, డిగ్రీల్లో అవసరమైన స్థాయికి సంబంధిచిన మార్కుల శాతాన్నే పరిగణలోకి తీసుకుంటారు. వైద్య శాఖలోని ఖాళీ భర్తీ కోసం పది నుంచి డిగ్రీ వరకూ మార్కుల సగటు శాతాన్ని పరిగణలోకి తీసుకునేలా వ్యవహరించారన్న అభియోగం ఉంది. బ్యాక్‌లాగ్ నియామక పక్రియను మొత్తం కలెక్టరేట్‌లోని ఓ విభాగం కనుసన్నల్లోనే నిర్వహించాల్సి ఉంటుంది. మెరిట్ జాబితాల్లో మార్పు చేర్పులు, ఇతరత్రా మెలికలు చూస్తుంటే సదరు విభాగంలో ఇంటిదొంగల ప్రమేయం లేకుండా జరిగేది కాదన్నది బహిరంగ రహస్యమే. అంతే కాకుండా కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో కూడా కొందరు అభ్యర్థులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించారన్న అనుమానాలున్నాయి.

'మీకోసం' ద్వారా కలెక్టర్ దృష్టికి..

ప్రభుత్వోద్యోగం దక్కించుకోవడం కష్టమవుతున్న నేపథ్యంలో నిరుద్యోగుల్లో ఉన్న ఆశను సొమ్ముగా మార్చుకొనేందుకే కొందరు పోస్టులకు బేరం పెట్టినట్టు తెలుస్తోంది. రూ.3 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకూ ఇచ్చేందుకు సిద్ధపడిన అభ్యర్థులకు పోస్టులు కట్టబెట్టాలన్న కుయుక్తుల కారణంగానే నియామక ప్రక్రియలో మితిమీరిన జాప్యానికి కారణమన్న అభియోగాలున్నాయి. ఈ విషయం అభ్యర్థుల ద్వారానే అల్లరి కావడంతో కొందరు గత నెలలో మచిలీపట్నంలో ప్రతి సోమవారం నిర్వహించే 'మీకోసం' ద్వారా కలెక్టర్ లక్ష్మీకాంతం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన సంయుక్త కలెక్టర్ గంధం చంద్రుడ్ని విచారణ చేపట్టాల్సిందిగా సూచించారు. విచారణ నిర్వహించిన సంయుక్త కలెక్టర్ కొన్నిలోటుపాట్లను గమనించి బాధ్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి సక్రమంగా మెరిట్ జాబితాను ఇవ్వాలని ఆదేశించారు.

నెలల తరబడి..

మార్చి మాసాంతానికే పూర్తి కావాల్సిన నియామక పక్రియ నెలలు గడుస్తున్నా పూర్తి కాకపోవడంతో అభ్యర్థులు తీవ్ర మానసిక వ్యధకు లోనవుతున్నారు. ఏప్రిల్‌లో మెరిట్ జాబితా విడుదల చేయడంతో కనీసం మేలో అయినా ఉద్యోగాలు దక్కుతాయనుకున్న వారి ఆశలు నేటికి అడియాసలుగానే మిగిలాయి. జాబితాలు తారుమారు, తదితర అంశాలపై గత నెల ఆఖరి వారంలో విచారణ చేపట్టిన సంయుక్త కలెక్టర్ వారం వ్యవధిలో తుదిజాబితా విడుదల చేసి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అవకతవకలకు పాల్పడినట్లు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆగస్టు చివరి దశకు చేరుకున్నా జాబితా ఎందుకు విడుదల చేయలేదు. రెండు నెలల్లో ముగించాల్సిన ప్రక్రియ నెలల తరబడి ఎందుకు కొనసాగుతోంది... గ్రూప్-4 భర్తీల పరిస్థితే ఇలా ఉంటే ఇంకా జిల్లాలో భర్తీ చేయాల్సిన బ్యాక్‌లాగ్ పోస్టులు అటెండర్లు, వాచ్‌మెన్‌లు, స్వీపర్లు తదితరాల భర్తీ పరిస్థితి ఏంటి అనే అంశాలు నిరుద్యోగులకు సమాధానం దొరకని ప్రశ్నలుగా మిగిలాయి.

చర్యలు చేపడతాం: బి.లక్ష్మీకాంతం, కలెక్టర్

బ్యాక్‌లాగ్‌ల భర్తీ విషయంలో రెండు, మూడు రోజుల్లో చర్యలు చేపడతాం. వచ్చిన ఆరోపణలపై సంయుక్త కలెక్టర్ విచారణ నిర్వహించారు. వాస్తవంగా మార్చిలోనే నియామక ప్రక్రియ ముగియాల్సి ఉండగా అలా జరగలేదు. నియాకాలకు ప్రభుత్వ అనుమతి అవసరం కావడంతో నివేదించగా ఇటీవలే అనుమతి కూడా వచ్చింది. ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా సజావుగా నియామక పక్రియ చేపడతాం.

50 గంటల్లో వివరాలు అందాలి

కార్పొరేషన్ రుణాల ఎంపికలో కొత్త నిబంధన

విస్సన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం ఆర్థికసాయం అందించేందుకు లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూ ప్రక్రియ సాగుతుండగా రుణాల పంపిణీలో ఆయా కార్పొరేషన్ల అధికారులకు కొత్తగా నిబంధనలు విధించింది. గతం కంటే భిన్నంగా ఇప్పుడు మంజూరు చేస్తున్న రుణాల విషయంలో ఎంపికైన లబ్ధిదారునికి సంబంధించిన వివరాలతో కూడిన హార్డ్‌కాపీ ఆన్‌లైన్ ద్వారా 50 గంటల్లోగా కార్పొరేషన్లకు అందాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం 5గంటలకు ఇంటర్వ్యూలు ముగిసిన మండలాల్లో శుక్రవారం సెలవు దినం కావటంతో గురువారం సాయంత్రానికే మండల పరిషత్, బ్యాంకుల శాఖల్లో నిర్వహించాల్సిన ప్రక్రియను ముగించాల్సి ఉంది. ఒకవేళ మండల స్థాయిలో లబ్ధిదారునికి చెందిన ప్రక్రియ ముగించకుంటే ఈ ఏడాది రుణార్హత లబ్ధిదారులు కోల్పోవలసి ఉంటుంది.

మండలస్థాయిలో నిర్వహించాల్సిన ప్రక్రియ

మండల స్థాయిలో లబ్ధిదారుల ఎంపికకు మండల పరిషత్ అధికారులు, బ్యాంకుశాఖల ప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు ఇంటర్వ్యూ నిర్వహించి, లబ్ధిదారుల జాబితా రూపొందిస్తారు. ఇందులో తాము రుణం ఇవ్వాల్సిన లబ్ధిదారునిచే బ్యాంకు శాఖలు రెండు ఖాతాలు ప్రారంభించాలి. రెండు ఖాతా నెంబర్లు, లబ్ధిదారుని వివరాలతో కూడిన జాబితాను మండల పరిషత్ ద్వారా కార్పొరేషన్లకు చెందిన సైట్‌లో నమోదు చేయవలసి ఉంది. ఇంటర్వ్యూ ముగిసిన తరువాత 50గంటల్లోగా ఈ పనులన్నీ పూర్తి చేయాలి.

ఫిర్యాదుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు

ఎంపికైన లబ్ధిదారులు తమ బ్యాంకుల్లో డిపాజిట్లు నిల్వ చేయాలనే ఫిర్యాదులు పలువురు యువత నుంచి అధికారులకు అందటంతో ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు కార్పొరేషన్ రుణ లబ్ధిదారుల ఎంపిక జిల్లా కన్వీనర్ సత్యనారాయణ తెలిపారు. ఇంటర్వ్యూల్లో ఎంపికైన లబ్ధిదారుల నుంచి ఏ బ్యాంకు అయినా డిపాజిట్లు చేయాలనే ఒత్తిడి చేస్తే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. బ్యాంకుల్లో నిర్దేశిత సమయంలోగా రెండు ఖాతాలు ప్రారంభింపజేసేందుకు లబ్ధిదారులు కూడా తమవంతు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు.

జిల్లా ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సాయికృష్ణ


బాధ్యతలు స్వీకరిస్తున్న సాయికృష్ణ

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లా ఏఎస్పీగా ఎస్.సాయికృష్ణ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఏఎస్పీ బీడీవీ సాగర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో గుంటూరు అర్బన్ ఏఎస్పీగా పనిచేస్తున్న సోమంచి సాయికృష్ణ నియమితులయ్యారు. హైదరాబాద్ సిటీ ఎస్సైగా 1985లో ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన 1991లో సీఐగా 2009లో డీఎస్పీగా, 2014లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది గుంటూరు అర్బన్ అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తూ జిల్లాకు బదిలీపై వచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏఎస్పీ బీడీవీ సాగర్ నుంచి సాయికృష్ణ బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యత పెరిగింది

★ అక్టోబరు 2 నాటికి స్వచ్ఛ కృష్ణా- సుందర పాఠశాల

★ పాఠశాల యాజమాన్య కమిటీల పాత్ర కీలకం

విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. అవి క్షేత్రస్థాయిలో సద్వినియోగం అయ్యేలా చూసేందుకు, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేసేందుకు, విద్యాబోధన తీరును పరిశీలించేందుకు ప్రభుత్వం పాఠశాల యాజమాన్య కమిటీలు(ఎస్ఎంసీలను) ఏర్పాటు చేసింది. అయితే చాలా వరకూ కమిటీలు క్రియా రహితంగా మారడంతో ప్రభుత్వ లక్ష్యం సైతం నీరుగారే పరిస్థితి ఏర్పడింది. పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసే దిశగా జిల్లాలోని ఎస్ఎంసీలకు మరింత జవసత్వాలు కల్పించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు 'స్వచ్ఛ కృష్ణా-సుందర పాఠశాల' కార్యక్రమానికి విద్యాశాఖాధికారులు శ్రీకారం చుట్టారు.



పాఠశాలల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించడం. నెలవారీ సమావేశాలు నిర్వహించుకుని పాఠశాలల్లో అవసరమైన సదుపాయాల సాధనకు కృషి చేయడం వంటివి పాఠశాల యాజమాన్య కమిటీల బాధ్యత. ఇటీవల కాలం వరకు వారి పాత్ర అంతవరకే పరిమితం. కానీ ఇప్పుడు పరిస్థితి వేరు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల వలె వారిని కూడా పాఠశాల అభివృద్ధిలో కీలక భాగస్వాములను చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. స్వచ్ఛ కృష్ణా-సుందర పాఠశాల కార్యక్రమం పేరిట పాఠశాలను అన్ని అంశాల్లో అభివృద్ధి పరచి సర్వతోముఖాభివృద్ధిని సాధించే క్రమంలో ఎస్ఎంసీ సభ్యులకు కీలక బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి దేవానందరెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు..

ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు. . ప్రభుత్వ ఫలాలు విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షించేందుకు గాను కొన్నేళ్ల క్రితం పాఠశాల యాజమాన్య కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బోధనేతర అంశాలను చూసుకోవడం, పాఠశాలకు ఏయే సదుపాయాలు కల్పిస్తే బాగుంటుంది అని చర్చించుకోవడం వరకే ఎస్ఎంసీల బాధ్యత. అది కూడా ఏదో మొక్కుబడి తంతుగా నిర్వహించేవారు. రెండేళ్లకోసారి ఎన్నికలను కూడా నిర్వహించి సభ్యులను ఎన్నుకునేవారు. ఇన్ని నిర్వహించినప్పటికీ యాజమాన్య కమిటీల పాత్ర కేవలం పరిమితంగా ఉండేది. పాఠశాల అభివృద్ధిపై పూర్తి స్థాయి దృష్టిసారించిన దాఖలాలు లేవు. సమావేశాల నిర్వహణ కూడా నామమాత్రంగానే ఉండేది. పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు ఎస్ఎంసీ సభ్యులది కూడా కీలకపాత్ర అని గ్రహించిన విద్యాశాఖాధికారులు ఇటీవల కీలక ఆదేశాలు జారీచేశారు. దీంతో యాజమాన్య కమిటీలు మరింత పరిపుష్టిని సంతరించుకోనున్నాయి.

కమిటీలు గమనించాల్సిన అంశాలు

★ తమ పరిధిలోని పాఠశాలల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలంటే ఎన్ని నిధులు అవసరమవుతాయనేది అంచనా రూపొందించాలి.

★ వనం-మనం పథకంలో భాగంగా పండ్లను అందించే మొక్కలు, పూలమొక్కలు తదితరాలను నాటి పాఠశాల ఆవరణలో పచ్చదనాన్ని పరిఢవిల్లజేయాలి.

★ పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న భవనాలు తొలగించాలి. ★ పాఠశాల భవనాలు, మరుగుదొడ్లకు రంగులు వేసి చక్కని రూపు తీసుకురావాలి.

★ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగునీటి సౌకర్యం, భోజనం చేసిన పిదప చేతులు కడుక్కునేందుకు సింకులు ఏర్పాటు చేయాలి.

★ మరుగుదొడ్లలో విద్యార్థులు అవస్థలు పడకుండా నిరంతర నీటిసదుపాయాన్ని కల్పించడం, ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

★ పాఠశాలలో పేరుకుపోయిన వ్యర్థసామగ్రి తొలగింపు.

నిధుల సమీకరణ బాధ్యత ఎస్ఎంసీలదే..

పాఠశాల అభివృద్ధికి కావాల్సిన నిధులను సమీకరించాల్సిన బాధ్యత కూడా ఎస్ఎంసీలకే అప్పగించారు. ఇటీవల ప్రభుత్వం బడి రుణం తీర్చుకుందాం పేరిట ఓ కార్యక్రమాన్ని నిర్వహించి పూర్వవిద్యార్థుల నుండి నిధులను సేకరించి అవి పాఠశాలలో సదుపాయాల కల్పనకు వెచ్చించారు. ఆ కార్యక్రమం కొంతవరకు సత్ఫలితాలను ఇచ్చింది. ఈ నేపథ్యంలో సదరు కార్యక్రమానికి మరింత బలం చేకూరే విధంగా గ్రామస్థులు, పూర్వవిద్యార్థులు, ఇతర వితరణశీలురు తదితరుల నుంచి నిధుల సేకరణ బాధ్యతను కూడా పాఠశాల యాజమాన్య కమిటీలకు అప్పగించారు. వారు ఈనెల 25 నుంచి 31వ తేదీలోపు సమావేశం ఏర్పాటు చేసుకుని నిధుల సమీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించాలి. సమీకరించిన నిధులు ఖర్చు చేసేందుకు కూడా విద్యాశాఖ ఓ వినూత్నమైన ఆలోచన చేసింది. వితరణ ఇచ్చిన దాతలు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో యాజమాన్య కమిటీ వారు ఓ కమిటీని ఏర్పాటుచేసి నిధులు ఖర్చుచేయాలి. దీని ద్వారా నిధుల ఖర్చులో పారదర్శకత ఉంటుందనేది విద్యాశాఖ అభిప్రాయం.

-న్యూస్‌టుడే,పోర్టురోడ్డు (మచిలీపట్నం)

పాఠశాల అభివృద్ధే అభిమతం..

పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న అభిమతంతోనే స్వచ్ఛ కృష్ణా-సుందర పాఠశాల కార్యక్రమాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ఇందులో భాగంగా అధికారులు విడుదల చేసిన కార్యాచరణ ప్రణాళికను అభివృద్ధి పరచే క్రమంలో ఈనెల 24వ తేదీలోపు సమావేశాలను పాఠశాల కమిటీలు నిర్వహించుకుని అభివృద్ధికి తగిన అజెండాను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి ప్రణాళిక రూపొందించారు.

గాంధీ జయంతి నాటికి కల సాకారం కావాలి..

పాఠశాల యాజమాన్య కమిటీలు నిధులు సమీకరించిన అనంతరం ప్రతి పైసా సద్వినియోగం అయ్యే విధంగా తగు చొరవ చూపాల్సిన అవసరం ఉంది. వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీలోపు పాఠశాలకు అవసరమైన మౌలికసదుపాయాలన్నింటినీ దాతలు, పూర్వ విద్యార్థులు తదితరుల చొరవతో సమకూర్చాలి. అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ కృష్ణ-సుందర పాఠశాల కలను నెరవేర్చేలా యాజమాన్య కమిటీలు పూర్తి స్థాయిలో కృషి చేస్తే విద్యాశాఖ లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరడమే కాకుండా సుందర పాఠశాల కల సాకారవుతుంది.

కూచిపూడి అభివృద్ధి దాతలకు పన్ను రాయితీ

కూచిపూడి, న్యూస్‌టుడే : కూచిపూడిలో సిలికానాంధ్ర చేస్తున్న అభివృద్ధికి నగదు సాయం అందిస్తున్న దాతలకు పన్నురాయితీ స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ద్వారా ఉంటుందని స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ప్లానింగ్ బోర్డు సీఈవో డాక్టర్ గంగయ్య పేర్కొన్నారు. మొవ్వ మండలం కూచిపూడిలో సిలికానాంధ్ర ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న సిలికానాంధ్ర సంజీవని వైద్యశాల నిర్మాణ ప్లానింగ్ పనులపై బుధవారం సిలికానాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూచిభొట్ల ఆనంద్‌తో ఆయన చర్చించారు. అనంతరం కూచిపూడి ఇందిరానగర్‌లో ఇంటింటికి పంచాయతీ నీటిని అందించేలా ఏర్పాటు చేసిన తాగునీటి పైప్‌లైన్, కుళాయిలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌తోపాటుగా ప్రభుత్వ పరంగా సహకరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సిలికానాంధ్ర ప్రాజెక్ట్ ప్రజలకు సేవ చేసే ఒక మంచి ప్రాజెక్టుగా ప్రశంసించారు. రాష్ట్రంలోని ప్రతిజిల్లాలో రెండు గ్రామాలను, 110 మున్సిపల్ వార్డులను ముందుగా మోడల్ గ్రామాలు, వార్డులుగా ప్రకటించి అనంతరం మిగిలిన వాటిని కూడా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణ, కిల్లారిశెట్టి జానకిరామ్, దీపక్, మాజీ సర్పంచి పెనుమూడి కాశీవిశ్వనాథం, నాయకులు అన్నే రాజేంద్రకుమార్, పామర్తి శివకుమార్, పసుమర్తి వెంకటేశ్వరరావు, ఫణి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.


కుళాయిని ప్రారంభిస్తున్న డాక్టర్ గంగయ్య, కూచిభొట్ల ఆనంద్

మచిలీపట్నం

104 సమాచారం

బందరు మండలంలోని వాడపాలెం, కేపీటీ పాలెం గ్రామాల్లో గురువారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్యసేవలు అందిస్తారు. ఆయా గ్రామాలకు చెందిన రోగులు వినియోగించుకోవాలని వైద్యులు కోరారు. **న్యూస్‌టుడే,గొడుగుపేట**

సినిమాలు

● శ్రీనటరాజ్-సింగం-3 ● రేవతి-గౌతమ్‌నంద ● మినీరేవతి-నిన్నుకోరి ● శ్రీవినాయక్-జయ జానకినాయక ● సిరికృష్ణ-లై ● సిరివెంకట్- ఫిదా ● వెంకటేశ్వర- నేనేరాజు నేనేమంత్రి ● రాంశాంతి- నక్షత్రం ● రామరాజు- ఆనందోబ్రహ్మ ● బృందావన్- దువ్వాడ జగన్నాథమ్

ప్రతి అర్జీ పరిష్కరిస్తాం..



- విజయవంతంగా రైతు సేవలో రెవెన్యూ శాఖ
- మడను నరికితే ఉపేక్షించేది లేదు..
- 'న్యూస్‌టుడే'తో మచిలీపట్నం తహసీల్దారు నారదముని

మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం రైతులకు వరంలాంటిది.. ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారార్థం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం కింద మూడో విడత వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించే విషయంలో రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తోంది. విద్యార్థుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం విజయవంతమైంది. ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలందించేందుకు రెవెన్యూ శాఖ చొరవ చూపుతోందని అంటున్నారు మచిలీపట్నం తహసీల్దారు నారదముని. 'న్యూస్‌టుడే'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు తెలిపారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..



మడ నరికితే చర్యలు తప్పవని పెదపట్నంలో ఏర్పాటుచేసిన బోర్డులు

ముఖాముఖి

న్యూస్‌టుడే-పోర్టురోడ్డు

మీ ఇంటికి మీ భూమి గ్రామసభలకు రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఎందుకంటే వారు అందజేసిన ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపుతున్నాం. ఇప్పటివరకు బందరు మండలంలోని 34 గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న 28 రెవెన్యూ గ్రామాలకు గాను 16 రెవెన్యూ గ్రామాల్లో మీ ఇంటికీ మీ భూమి గ్రామసభలు నిర్వహించగా 493 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చాయి. వాటిలో 161 అడంగళ్‌లో తప్పులు సరిచేయడం, పాస్ పుస్తకాల్లో తప్పులు సరిచేసేందుకు 171 అర్జీలు వచ్చాయి. తక్కిన అర్జీలు ఇతర కారణాలతో రైతులు ఇచ్చారు. రెండు విడతల గ్రామసభల్లో రైతులు అందజేసిన అర్జీలను నూరుశాతం పరిష్కరించాం. రైతుల భూములు కోర్టు తగాదాల్లో ఉండటం, దస్తావేజులు పక్కాగా అందజేయకపోవడం వంటి కారణాల వల్ల కొన్ని పరిష్కారం కాలేదు. అవి తప్పించి మిగిలిన వాటిని పరిశీలించి పరిష్కరించాం. రైతులు మీ సేవా కేంద్రాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడాల్సి వస్తుందని గ్రహించి

మీ సేవకు సంబంధించిన వారినే గ్రామసభలకు పిలిపించి వారి దరఖాస్తును ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి అక్కడికక్కడే రైతులకు రశీదు అందజేస్తున్నాం. ఈ ఏడాది అందిన దరఖాస్తుల్లో కూడా 211 అర్జీలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి పరిష్కారానికి సిద్ధమయ్యాం. తప్పకుండా నూరుశాతం వాటిని పరిష్కరిస్తాం.

ఈ-కార్యాలయ నిర్వహణలో మూడో స్థానం

కాగిత రహిత పాలన నిర్వహించాలన్న ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ-కార్యాలయ నిర్వహణ విజయవంతంగా సాగుతోంది. సాంకేతికను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్న మేము జిల్లాలో ఈ-కార్యాలయ నిర్వహణలో నూజివీడుతో పాటు మూడో స్థానంలో కొనసాగుతున్నాం. తప్పకుండా మొదటి స్థానాన్ని అందుకునేందుకు శ్రమిస్తాం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని జయప్రదం చేసే క్రమంలో మేమంతా చొరవ చూపుతునప్పటికీ సిబ్బంది కొరత అనేది బాగా వేధిస్తోంది. సిబ్బంది లేకపోవడంతో శాఖ పరంగా కూడా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. ఇప్పటికే ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాం. ప్రభుత్వం ఈ కొరతను తీరుస్తుందని ఆశిస్తున్నాం.

ధ్రువీకరణ పత్రాల విషయంలో

విద్యార్థులు కుల, ఆదాయ, స్థానికత ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించే క్రమంలో ప్రవేశపెట్టిన విద్యార్థుల సేవలో రెవెన్యూ శాఖ విజయవంతమైంది. ఎందుకంటే మచిలీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 5,200 మంది విద్యార్థులకు రెవెన్యూ పరంగా అందించే ధ్రువపత్రాలను అందజేశాం. విద్యార్థులంతా సంతోషించారు. ప్రభుత్వాదేశాల మేరకు మా సేవలను మరింత విస్తరిస్తాం.

మడను నరికితే తీవ్ర చర్యలు తప్పవు..

రెవెన్యూ శాఖ పరంగా మేము మడ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం. మడ పరిరక్షణకు సంబంధించి ఇప్పటికే సంబంధిత గ్రామాల వీఆర్వోలకు, వీఆర్ఏలకు ఆదేశాలు జారీ చేశాం. అవసరమైతే బోట్లలో వెళ్లి తనిఖీలు చేపడతాం. బందరు మండలంలో గిలకలదిండి, పెదపట్నం, కానూరు, పల్లెతుమ్మలపాలెం, పోలాటితిప్ప తదితర ప్రాంతాల్లో తీర ప్రాంత రక్షణార్థం మడ విస్తరించి ఉంది. వీటిలో ఏ ఒక్క ప్రాంతంలోనైనా మడను నరికితే తీవ్ర చర్యలు తప్పవు. ఇప్పటికే పెదపట్నంలో మడను నరికితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బోర్డులు పెట్టించాం. ఎవరైనా కళ్లుగప్పి ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడితే మాత్రం ఉపేక్షించేది లేదు. కచ్చితంగా చర్యలు తీసుకుని తీరతాం.

4089 ఓటరు దరఖాస్తులు...

రానున్న ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. బీఎల్వోలు, వీఆర్వోలు ఓటరు నమోదు ప్రక్రియలో తలమునకలవుతున్నారు. మచిలీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 4089 మంది ఓటరుగా నమోదు చేయాలని కోరుతూ అర్జీలు చేసుకున్నారు. వారి వయస్సును పరిగణలోకి తీసుకుని తప్పకుండా వారిని ఓటరుగా నమోదు చేస్తాం. అదే విధంగా చనిపోయిన వారి ఓట్లను, షిఫ్టెట్ ఓటర్ల వివరాలను కూడా జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

భాస్కరపురం,న్యూస్‌టుడే: సీపీఎస్ ఉద్యోగులకు అందిస్తున్న పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఎస్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ట్రెజరీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలంటూ సెప్టెంబరు 1వ తేదీ విజయవాడలో మిలీనియం మార్చ్ నిర్వహించనున్నారని తెలిపారు. జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణాజిల్లా సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పేపేటి సత్యనారాయణ కోరారు. సీపీఎస్ విధానం రద్దు చేసే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

'ఆర్‌ఎంపీ వైద్యులకు ధ్రువపత్రాలు ఇవ్వడం సరికాదు'

భాస్కరపురం,న్యూస్‌టుడే: ఆర్‌ఎంపీ వైద్యులకు ధ్రువపత్రాలు ఇవ్వడం ప్రమాదకరమని ఐఎంఎ పట్టణ అధ్యక్షుడు డా.శ్రీనివాసాచార్య అన్నారు. పట్టణ ఐఎంఎ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంసిఐ నిబంధనలకు విరుద్ధంగా సరైన వైద్యశిక్షణలేని ఆర్‌ఎంపీ వైద్యులకు ధ్రువపత్రాలు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సరైన వైద్యశాస్త్ర అవగాహన లేనివారికి ప్రభుత్వం అర్హతముద్రవేయడం మంచి పద్ధతికాదని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పునరాలోచించాలని కోరారు. వైద్యులు వీరంకి రామ్మోహనరావు, కేవీఎల్ కుమారి, సాయిప్రసాదు, యోగ లింగేశ్వరరావు, బాలసుబ్రహ్మణ్యేశ్వరరావు, ఫణికుమార్, రవి, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డా.శ్రీనివాసాచార్య

నియోజకవర్గంలో నేడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మీ ఇంటికీ మీ భూమి గ్రామసభను పొట్లపాలెం, కొత్తపూడి, గోపువానిపాలెం గ్రామాల్లో గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు.

- స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా సుల్తానగరం, ఎస్.ఎన్. గొల్లపాలెం తదితర గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పర్యటిస్తారు.
- పట్టణంలోని జిల్లా కోర్టు సాయిబాబా దేవాలయంతో పాటు పట్టణ పరిధిలోని పలు సాయి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.
- గురువారం మధ్యాహ్నం 2 గంటలకు సువర్చలా సమేత ఆంజనేయస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు లెక్కింపులో పాల్గొనవచ్చు.

కాలనీ కబుర్లు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని పలు అంతర్గ రహదారుల వద్ద వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. బ్రహ్మపురం సాయిగణేష్ ఆలయం,జవహర్ పాఠశాల,ఎన్‌సీసీ కార్యాలయం వద్ద,ఎన్‌జీవోస్ కాలనీలో తదితర ప్రాంతాల్లో వేగనిరోధకాలు లేనందున పలు ప్రమాదాలు జరుగుతున్నాయి.

- పలు అంతర్గత రహదారుల మలుపులు వద్ద అప్రోచ్‌లు సక్రమంగా లేవు. పరాసుపేట సెయింట్‌ఫ్రాన్సిస్ పాఠశాల వద్ద,మలుపులు వద్ద అప్రోచ్‌లు దెబ్బతిన్నాయి. నూతనంగా నిర్మించాలని స్దానికులు కోరుతున్నారు.
- పట్టణంలో రాత్రి 9. గంటల సమయంలోనే పశువులు రహదారులపైకి చేరుతున్నాయి. పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.
- సర్కారుతోటలోని డ్రెయినేజీలలో సిల్టు తీయకపోవడంతో జనవాసాల మధ్యకు మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుంది. పాలకులు చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.

అవీ.. ఇవీ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎస్.ఎన్. గొల్లపాలెం గ్రామంలో ప్రజల సౌకర్యార్థం గ్రామ సర్పంచి మట్టా నాంచారయ్య ఆధ్వర్యంలో పిచ్చిమొక్కలు తొలగించారు. దోమల నిర్మూలనకు దోమల మందు పిచికారీ చేయించారు.

- రుద్రవరం నుంచి చిన్నాపురం వరకు నిర్వహిస్తున్న రహదారి విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయి.

చిలకలపూడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బుద్దాలపాలెం గ్రామంలో పంచాయతీ కార్యాలయాన్ని బాగు చేసి మళ్లీ వాడుకలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- పెదపట్నం గ్రామంలో మడ పరిరక్షణార్థం రెవెన్యూ శాఖ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.
- తపశిపూడి గ్రామంలో పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధరవరలు

రైతుబజారు కూరగాయల ధరలు(నిన్నటివి)

కిలో రూపాయల్లో వంగ 24 బెండ 16, దొండ 20, టమాట 37, సొర 08, 10, దోస 12, బంగాళదుంప14, పచ్చిమిర్చి 15, బీర 14, బీట్‌రూట్ 22, బీన్స్ 56, అలసందలు 20, చిలకడదుంప 26, క్యాబేజీ 18, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 14, కంద 26, కీరదోస 20, క్యాప్సికం 48, ఉల్లిపాయలు 23, క్యారెట్ 50, కొత్తిమీర 10, 05, గోరుచిక్కుడు 20 గురువారంఉదయం 7గంటలవరకు మాత్రమే ఈ ధరల వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్‌ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.

మచిలీపట్నం

28న మధ్యాహ్న భోజన ఏజెన్సీల ధర్నా

పెడన, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలను ఆర్థికంగా కుంగదీసి నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని పెడన మండల సంఘం ఆరోపించింది. బుధవారం స్థానిక బస్‌స్టాండు సెంటరు సమీపంలో సంఘ నాయకులు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.



విఘ్నేశ్వరుడిని ఆవిష్కరిద్దాం

ఈ నెల 25న వినాయక చవితి. ఈ పండుగకు పర్యావరణ హిత గణపతి విగ్రహాలను వినియోగిద్దాం. మట్టి, కూరగాయలు, వివిధ రకాల ఫలాలు, మిఠాయిలు తదితర తినుబండారాలతోపాటు మట్టిలో సులభంగా కలిసిపోయే గుణాలు గల పదార్థాలతో ప్రతిమల్ని తయారు చేయొచ్చు. బొజ్జగణపయ్యతోపాటు తల్లిదండ్రులైన శివపార్వతులతో కలిసి ఉన్న ఆది దేవుని రూపాలను చిత్రలేఖనం ద్వారా ఆవిష్కరించొచ్చు. ఇలా విద్యార్థులు, పిల్లలు తయారు చేసిన గణపతి బొమ్మలు, గీసిన చిత్రాలను 'ఈనాడు'లో ప్రచురించదలిచాం. మీరు చేయాల్సిందల్లా సృజనాత్మకంగా తయారు చేసిన ప్రతిమ, గీసిన చిత్రాలను మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈ కింది పేర్కొన్న వాట్సాప్ సంఖ్యకు పంపడమే. వాటిలో విభిన్నమైన వాటిని ఎంపిక చేసుకొని ప్రచురిస్తాం.

మా వాట్సాప్ నెంబర్ పోర్టురోడ్డు : 70939 81593




పంపిన వారు డి.హన్సిక, 6వ తరగతి, నారాయణ పాఠశాల




పంపిన వారు ఎస్.శ్రీజ, 8వ తరగతి నారాయణ పాఠశాల



మట్టి వినాయకుడి విగ్రహాన్ని తయారుచేసి పంపిన వారు.. ఆనంద శ్రీసాయి మోహన్, 5వ తరగతి, లిటిల్‌ఫ్లవర్ పాఠశాల





పంపిన వారు ఎస్.శ్రీనిజ, 7వ తరగతి, నారాయణ పాఠశాల




పంపిన వారు ఎన్.సంధ్య, 9వ తరగతి, నారాయణ పాఠశాల



మైదా పండితో తయారుచేసిన గణనాథుడితో - రాజాసాయి, 3వ తరగతి, లిటిల్‌ఫ్లవర్ పాఠశాల




పంపిన వారు ఎస్.హర్షిత, 8వ తరగతి, నారాయణ పాఠశాల



కూరగాయలతో తయారుచేసిన వినాయకుడుని పంపిన వారు.. సిరిచందన 5వ తరగతి లిటిల్ ఫ్లవర్ పాఠశాల

-న్యూస్‌టుడే, పోర్టురోడ్డు

మట్టి గణపతిని పూజిద్దాం..

పోర్టురోడ్డు : మట్టిగణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దామని నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ సుందరరామ్ అన్నారు. బుధవారం స్థానిక నాగార్జున పాఠశాలలో ఎకోఫ్రెండ్లీ విగ్రహాలను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. ప్రైమరీ విద్యార్థులకు గణపతి నమూనా చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఆకుమర్రు (గూడూరు గ్రామీణం) : ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు తెలిపారు. మంగవారం రాత్రి గ్రామంలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో లాండ్ సర్వే ఏడీ విజయకుమార్‌తో కలిసి పాల్గొన్నారు.

సుప్రీం తీర్పు ప్రశంసనీయం: భాజపా

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: తలాక్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రశంసనీయమని భాజపా నాయకులు సోడిశెట్టి బాలాజీరావు, కూనపరెడ్డి శ్రీనివాసరావులు అన్నారు. సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు వల్ల ఎందరో ముస్లింలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. భాజపా నాయకులు రంగనాథ్, గజేంద్ర, రామకృష్ణ, మురళీకృష్ణ, నరసింహామూర్తి, శేషయ్యనాయుడు తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.



తుకారామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

తుకారామ్ సేవలు స్ఫూర్తిదాయకం.. భాజపా నాయకుడు తుకారామ్ సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు భాజపా నాయకులు పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో భాజపా జిల్లా కమిటీ సభ్యుడు చలమలశెట్టి రామకృష్ణ తండ్రి తుకారామ్ వర్ధంతి సభను నిర్వహించారు. కూనపరెడ్డి శ్రీనివాస్, పంతం గజేంద్ర సతీష్, బాలాజీరావు, శ్రీరామచంద్రమూర్తి, ఆంజనేయులు, పద్మావతి తదితరులు ప్రసంగించారు.



నిరసన తెలుపుతున్న పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు

కొనసాగుతున్న రిలే దీక్షలు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లకు వేతన బకాయిలను చెల్లించేవరకు నిరసన తప్పదని పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవేంద్రరావు అన్నారు. వేతన బకాయిలను చెల్లించాలని కోరుతూ చేపడుతున్న నిరసన మూడో రోజుకు చేరుకుంది. మూడో రోజైన బుధవారం నిర్వహించిన దీక్షలో దేవేంద్రరావు మాట్లాడుతూ బకాయి ఉన్న వేతనాలు చెల్లిస్తామని హామీలిచ్చిన ప్రభుత్వం ఇంత వరకు మాట నిలుపుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పలువురు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నాటుకోళ్లు అమ్మకం: సంప్రదించండి. ✆ 99494 52666.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

మహేంద్ర 17+1 Seater, 2007 మోడల్ ఇబ్రహీంపట్నంనందు గల స్కూల్ బస్ అమ్మబడును. ✆ 80082 52295, 99858 88023.

BUSINESS SERVICES

PRINTING SERVICES

ఫ్లాష్ ఫోటోస్టాట్: హైస్కూల్ రోడ్డు బస్‌స్టాప్, పటమట, విజయవాడ. ✆ 2550990. ★ AO బిగ్‌సైజ్ జిరాక్స్, ప్రాజెక్ట్ వర్క్స్, హై రెజల్యూషన్ కలర్ స్కానింగ్, బ్లాక్ & వైట్ కలర్ ప్రింట్స్, శుభలేఖలు, ఇన్విటేషన్ కార్డులు, ID కార్డులు, బ్రోచర్స్, ఫ్లెక్స్ బ్యానర్స్ ఆల్ ప్రింటింగ్ & బైండింగ్ వర్క్స్‌కు సంప్రదించండి.

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 8978148055

CNC Milling & CNC Lathe Available for Dies Making & Job Works. Contact: Ramesh Auto Industries Pvt ltd. ✆ 90529 97777

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97054 98444.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 55908.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 98483 43452.

పేపర్ ప్లేట్స్ టి కాప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 73370 41857.

డైస్ తయారీ చేయుటకొరకు CNC మిల్లింగ్ మరియు CNC లేత్ కొండపల్లి నందు కలవు. సంప్రదించగలరు. ✆ 90529 97777.

EDUCATION

అతి తక్కువ ఫీజుతో 10th, ఇంటర్, డిగ్రీ, PG, సింగిల్ సిట్టింగ్, B.Tech, M.Tech, M.Phil, PHD, Eligible for All Govt Jobs. న్యూలైఫ్ ఇనిస్టిట్యూట్ 4/7 బ్రాడీపేట గుంటూరు. అడ్మిషన్ గైడెన్స్ ✆ 92480 10203

COACHING CENTRES

ప్రీ ప్రైమరి టీచర్స్ ట్రైనింగ్‌లో శిక్షణ. గవర్నమెంట్ రికగ్నైజ్ సర్టిఫికేట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అమెరికన్ మాంటిస్సోరి టీచర్స్ ట్రైనింగ్ కోర్స్. ✆ 92462 22529.

FINANCIAL SERVICES

INSURANCE

LIC Jeevan Akshay Plan Closing Very Shortly, So, Deposit for Higher Rate of Interest for Life Time Guaranteed Scheem, T.Y.Gupta. ✆ 98855 81774.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

PAYING GUEST ACCOMN.

GUEST HOUSE

T-Emperor Service Apts A/C Vididhi House for 100 Pax ★ Guest House ★ individual Rooms ★ Banquet Hall 150 Pax Siddartha Nagar ✆ 99518 49755.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

FLAT FOR SALE

2 BHK Under Construction Flats and Commercial Space in Currencynagar are for Sale ✆ 91004 42647, 43.

NTR హౌసింగ్ ప్రీమియం అపార్ట్‌మెంట్స్ విజయవాడ బందరు రోడ్డుకు అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సదుపాయాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర॥ 92464 82022, 94401 20033, 73372 43565.

శ్రీనివాసానగర్, బ్యాంక్ కాలనీ, పరిటాల ఓంకార్ ఫంక్షన్‌హాల్ దగ్గర గృహప్రవేశానికి సిద్ధంగా గల 3 B/R ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 90002 57777, 70326 23777.

ప్రసాదంపాడు St.Anns స్కూల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 2 BHK 805 S.Ft. బైక్ పార్కింగ్‌తో గృహప్రవేశానికి సిద్ధం. కేవలం 28 లక్షలకే. ✆ 97054 14445.

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

2 BR ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో ఆక్యుపేషన్‌కు అనువుగా అమ్మకానికి కలవు & ఇండిపెండెంట్ డూప్లెక్స్ హౌస్, 184 చ॥గ॥, 3400 చ॥అ॥లలో కొత్తగా నిర్మించి 2 కార్ల పార్కింగ్‌తో కానూరులో అమ్మకానికి కలవు. ✆ 98665 75257.

34 లక్షలకే మధురానగర్, పప్పులమిల్లు వద్ద, 85 చ.గ.లలో సింగిల్ బెడ్‌రూమ్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 74167 50222.

LAND FOR SALE

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో తక్కువ రేట్లలో భూములకై సంప్రదించండి. మరియు 5 AC నుండి 100 AC ఎకరాల వరకు ఫామ్ ల్యాండ్స్ డెవలప్ చేసి ఇవ్వబడును. సురభి డెవలపర్స్. సం॥. S.చౌదరి. ✆ 85008 37009

PLOT FOR SALE

ఉయ్యూరు దగ్గర CRDA ప్లాట్స్ చ.గ. 5,900/-, 80% బ్యాంక్‌లోన్. బందరురోడ్డుకి అతిచేరువలో, సిటీ బస్ రూట్, తక్షణం ఇళ్ళు కట్టుకొనుటకు ప్లాట్స్. 9 గ్రా. గోల్డ్, రి.జి. ఫ్రీ. ✆ 92907 29258.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

పెనమలూరు, చోడవరం వెళ్ళే రోడ్డు, చాణిక్యనగర్‌నందు 9వ నెంబరు 3 1/2 సెంట్లు ప్లాటు అమ్మకానికి కలదు. Cont: 94917 53038.

ఉడాకాలనీ LIG-2 నందు పడమర ఫేసింగ్ 165 చ॥గ॥, చ॥గ॥ రూ. 26,000/- ★ కేసరపల్లి R.T.C కాలనీ ఉడా లేఅవుట్‌లో పడమర ఫేసింగ్ 189 చ॥గ॥, 34x50. చ॥గ॥ రూ. 12,000/- ★ జి.కొండూరు మండలం చెవుటూరు నందు ఇళ్ళ మధ్యలో తక్షణ గృహ నిర్మాణానికి 2 సెంట్లు, 3 సెంట్లు, 4 సెంట్లు ల్యాండ్ కన్వర్షన్ చేయబడినది. 33 అ॥రోడ్‌తో అమ్మకము. ✆ 90105 82244.

సింగ్‌నగర్ ఇందిరానాయక్‌నగర్‌లో ఉత్తరం ఫేసింగ్ 18.5x41=84.27 చ॥గ॥ రూ. 35,000/- ★ పాయకాపురం ఇన్నర్‌రింగ్‌రోడ్ నందు విద్యుత్‌లత కాలనీ దగ్గర 226 చ॥గ॥ పడమర ఫేసింగ్ 40 అ॥రోడ్, చ॥గ॥ రూ. 16,000/- ★ గుణదల మూడు వంతెనల దగ్గర టీచర్స్ కాలనీ ప్రక్కన తూర్పు ఫేస్ 46.2x66=338 చ॥గ॥, చ॥గ॥ రూ. 20,000/- స్థలాలు అమ్మకము. ✆ 90105 82244.

LEASE / RENT

10,000 Sq.Ft. (ప్రత్యేక లిఫ్ట్ కలదు) విజయవాడ ఆటోనగర్, ఫేస్-3 నందు హాస్టల్స్, బ్యాంక్ ఆఫీసులకు, కాల్‌సెంటర్లకు, బి.పి.ఓ. ఆఫీసులకు, కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు మొ॥వాటికి అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 92480 91122.

TO-LET

COMMERCIAL

ఆటోనగర్ కానూరు రోడ్‌లో 7000 S.Ft. గోడౌన్ మరియు యనమలకుదురులో 4000 S.Ft. గోడౌన్ అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 94906 03388.

2500 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ కబోర్డ్స్ సౌకర్యంతో ఆఫీసులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు కలదు. అడ్రస్: మొగల్‌రాజ్‌పురం, జమ్మిచెట్టు సెంటర్‌లోని బోయపాటి మాధవరావు వీధి. ✆ 98487 97111.

JOBS

Sree Satyanarayana Spinning Mills Ltd. Tanuku Needs M.Com With 15/20/25 Yrs Experience as A.O/ A.M/ G.M F&A sssmillls.tanuku@gmail.com

Required Experienced Admin cum Operations in FA Capital Vijayawada. Qly: Degree + Typing skills + Excel. ✆ 89777 50666.

Wanted Physical Trainer for 15 Years Boy - Sitanagaram. Contact: 88851 31792.

Wanted Field/Marketing Executives for Bank Loans, Q:10th, Inter, Degree. Contact with your Resume. Cell: 96429 55788.

Accountant (Sr/ Jr) HR Exe/ Store Manager/ Civil Engineers/ Hardware/ Net Working/ Telecallers/ Sal: 7K to 35K. ✆ 0866-6641333.

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా Male/Female మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ✆ 94907 89174, 91332 95777.

సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం+కమీషన్ మరియు ఏజెంట్లు కావలెను. ✆ :89995 55666, 90006 16677.

ప్రముఖ ఆప్టికల్ షోరూమ్స్‌నందు పనిచేయుటకు యువతి/ యువకులు కావలెను. శిక్షణ ఇవ్వబడును. 10th/ ఇంటర్, A.V. ఆప్టికల్స్, విజయటాకీస్ సెంటర్, VJA. ✆ 0866- 6646644.

కంప్యూటర్ ఉన్నవారికి Online Home based డేటా ఎంట్రీ (టైపింగ్) వర్క్స్ కలవు. డైలీ పేమెంట్స్ కలవు. No Targets. ✆ 90591 00048.

మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్ రైటింగ్ వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారంవారం పేమెంట్స్. Qul: 10th+ VJA. ✆ 79938 21967, 88977 64285.

ప్రైవేటు బ్యాంకులో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (9 No's) కావలెను. Age: 35 లోపు, Q: ఇంటర్ - P.G. జీ: 12500-16700. ✆ 90529 40550.

చెర్రీస్ వారి క్యూబ్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవముగల వెయిటర్స్ కావలెను. ✆ 98667 05402, 0866 - 6454444.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 7396608891.

ఉచిత శిక్షణ & ఉపాధి కేంద్రం: MEPMA ఆధ్వర్యంలో Tally, MS Office, Typing, PD కోర్సులలో ఉచిత శిక్షణ. బెంజిసర్కిల్, విజయవాడ. ✆ 0866 - 6666334, 73311 23828.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థకు: ★ ABM's (ఏదేని డిగ్రీ) ★ అకౌంటెంట్ (B.Com; Tally) మరియు DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 72077 71855, 81213 20891.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, తిరువూరు, విజయవాడలలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా కావలెను. మైక్రో ఫైనాన్స్ రంగంలో అనుభవం గలవారికి ప్రాధాన్యత. ఉ॥ 10 గం॥ 1 గం॥ లోపు సంప్రదించండి. లలితా ఫైనాన్స్ లింక్స్, # 27-18-15, పాత IOB ఎదురుగా నవరంగ్ థియేటర్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ. ✆ 96666 99716.

Medplus మెడికల్ షాపులలో Pharmacistగా పనిచేయుటకు D/B Pharmacy చదివినవారు మరియు SSC పాసైనవారు ఫార్మసీ అసిస్టెంట్స్‌గా పనిచేయుటకు ఆసక్తి కలవారు కావలెను. Ph: 8498064201, 7660005077.

Male అకౌంటెంట్ కావలెను: ఇంటర్నల్ ఆడిట్‌చేయగల రియల్‌ఎస్టేట్ అనుభవంగల వారికి ప్రాధాన్యత. Qly: B.Com; Age: 30 Yrs. ✆ 94412 45859.

విజయవాడ – మంగళగిరిలో పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్, సె.గార్డ్స్, ఆ.బాయ్స్, డ్రైవర్స్, బాత్‌రూమ్, లెట్రిన్స్ కడుగుటకు (స్త్రీ/ పురుషులు) కావలెను. ✆ 73374 42303/04.

కోటక్ బ్యాంక్ అనుబంధ సంస్థకు అనుభవం గల మేనేజర్స్, టీం లీడర్స్ 10 మంది కావలెను. వ: 30+, Q: ఇంటర్ + జీతం + ఇన్సెంటివ్స్ 50 వేల వరకు. ✆ 96668 12402.

ప్రముఖ రియల్‌ఎస్టేట్‌నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. గృహిణులు, యువతి/ యువకులకు ప్రాధాన్యత. ✆ 79951 41549.

1500 లకే డి.టి.పి, ఫోటోషాప్ ఇంటర్‌నెట్ టైపింగ్ కోర్సులు నేర్పించి 10,000/-ల ఉద్యోగం ఇప్పించబడును. Contact: 99851 53399.

"3 నుండి 5 తరగతి" వరకు అన్ని సబ్జెక్టులలో బోధించుటకు మరియు కంప్యూటర్ టీచర్లు కావలెను. నున్న, సింగ్‌నగర్ పరిసర వారికి ప్రాధాన్యత. ✆ 94402 76318, 89855 00100.

ప్రముఖ ఆర్గానిక్ కంపెనీ కొరకు జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేయుటకు ఏరియా సేల్స్ మేనేజర్ (ASM) లు కావలెను. అర్హత: డిగ్రీ/ పి.జి. వయస్సు: 25-35 సం॥లు. జీతం: 25,000/- సంప్రదించండి. ✆ 96186 99710.

భారత మహిళా మండలి యందు లేడీస్ హాస్టల్‌లో పనిచేయుటకు ఎటువంటి బాదరబందిలేని వార్డెన్, వంటమనిషి కావలెను. జీతం: 5 వేలు. ✆ 0866 - 2574309.

FACULTY / TEACHERS

Need Tutor For 4 Yr Old @ Home. Sal 20k/m. Mail Details For Intrw. ravikiransunkara@gmail.com.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటి రోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాలు గోవా & కర్ణాటక AC యాత్ర Sep 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర Sep 15న, దసరాకి Sep 26న పూరి 5 రో॥యాత్ర లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

92 రోజుల్లో రూ.9,56,611



శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయంలో హుండీల్లోని ఆదాయాన్ని లెక్కిస్తున్న దేవస్థాన సిబ్బంది

కొల్లేటికోట(కైకలూరు) : మండలంలోని కొల్లేటికోట శ్రీపెద్దింటి అమ్మవారి ఆలయంలోని హుండీల్లోని ఆదాయాన్ని బుధవారం అధికారులు లెక్కించారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు, గుడివాడ దేవాదాయశాఖ తనిఖీ అధికారి టీవీఎస్ ప్రసాద్ పర్యవేక్షణలో హుండీల ఆదాయాన్ని లెక్కగట్టారు. 92 రోజుల వ్యవధిలో అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు, మొక్కుబడుల మొత్తం రూ. 9,56,611 వచ్చినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పోలీసు, రెవెన్యూ, కొల్లేరు గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాల అభివృద్ధికి సహకారం

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక డీవీఆర్ ఏరియా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ బాధ్యతలు చేపట్టి ఏడాది అయిన సందర్భంగా బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిటీ ఛైర్మన్ వాసిరెడ్డి సత్యనారాయణప్రసాద్‌ను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కమిటీ ఆధ్వర్యంలో గత ఏడాది కాలంగా చేపట్టిన పనులను ఛైర్మన్ వివరించారు. ఆసుపత్రిని పూర్తిగా ప్రక్షాళన చేయడంతో రోగుల సంఖ్య పెరిగిందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కమిటీ ఛైర్మన్‌గా విశ్రాంత ప్రిన్సిపల్‌ను నియమించడం వల్ల వైద్యశాల అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మీకుమారి, వైద్యురాలు సీతారావమ్మ, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు అమ్మినేని జ్వాలాప్రసాద్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు నాగవరపు రాజు, బొందల రామకృష్ణ, మన్నెం ఉషారాణి, విశ్రాంత లెక్చరర్ పర్చూరి పిచ్చేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నీరుకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

చోరీకేసులో నిందితుడి అరెస్టు

₹ 2 లక్షల విలువైన నగలు స్వాధీనం



గణేశ్, వెంకటలక్ష్మిలను విలేకరుల ఎదుట హాజరు పరిచి వివరాలు వివరిస్తున్న సీఐ ఎంవీ దుర్గారావు

గుడివాడ, న్యూస్‌టుడే : చోరీకేసులో నిందితుడిని అరెస్టు చేసి ₹ 2 లక్షల విలువైన నగలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎంవీ దుర్గారావు తెలిపారు. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆయన నిందితుడిని, స్వాధీనం చేసుకున్న నగలను విలేకరులకు చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 7న బైపాస్ రోడ్డులోని ఒక ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడు పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన సిరపు గణేశ్ అని వివరించారు. అతను కొంత కాలంగా బేతవోలులో తల్లి వెంకటలక్ష్మితో కలిసి నివాసముంటున్నాడని వివరించారు. బుధవారం గణేశ్‌ను అరెస్టుచేసి ₹ 2 లక్షల విలువైన నగలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గణేశ్ గతంలో తాడేపల్లిగూడెంలో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు చెప్పారు. దొంగిలించిన నగలను తన తల్లి వెంకటలక్ష్మి సాయంతో విక్రయించేవాడని తెలిపారు. నిందితుని అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన హెచ్‌సీ ఆంజనేయులు, సిబ్బంది బాబు, శ్రీనులను డీఎస్పీ మహేశ్ అభినందించారని ఆయన పేర్కొన్నారు.

మండవల్లి మాజీ సర్పంచి హత్య

- తలపై బలమైన వస్తువులతో మోదడంతోనే మృతి
- చెరువుపై కాపు కాసి.. దాడి చేసినట్లు అనుమానం
- నిందితుల కోసం నాలుగు బృందాలతో గాలింపు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మాజీ సర్పంచి బోడావుల కృష్ణారావు (60) బుధవారం తెల్లవారు జామున దారుణ హత్యకు గురయ్యారు. వివాదరహితుడిగా పేరున్న ఇతని హత్య కైకలూరు నియోజకవర్గంలోనే సంచలనంగా మారింది. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారు జామున మండవల్లి పరిధిలోని అయ్యవారి రుద్రవరం రోడ్డులో కృష్ణారావుకు చెందిన ఐదె కరాల రొయ్యల చెరువు కాపలాదారుడి నుంచి ఫోన్ వచ్చింది. మోటార్లు దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకున్నట్లు సమాచారం అందడంతో ఒంటరిగా తన ద్విచక్ర వాహనంపై చెరువు వద్దకు వెళ్లాడు. రెండు గంటలైనా తిరిగి రాకపోవడంతో అతని భార్య సముద్రవేణి వరసకు మేనల్లుడైన వ్యక్తిని చెరువు వద్దకు పంపించారు. వ్యక్తిగానీ, ద్విచక్ర వాహనం గానీ చెరువు వద్ద కనిపించలేదు. అక్కడికి రెండు కిలోమీటర్ల అవతల రక్తపు మరకలతో ఉన్న ద్విచక్ర వాహనాన్ని రోడ్డుపక్కనే గుర్తించారు. దీంతో తెల్లవారు జామున 3 గంటల నుంచి ఎస్ఐ మణికుమార్ ఆధ్వర్యంలోని బృందం, మృతుడి బంధువులు పెద్దఎత్తున అయ్యవారి రుద్రవరం, కొర్లపాడు చెరువులు, కాల్వగట్లపై గాలించారు. ఎట్టకేలకు 5.30 గంటలకు అయ్యవారిరుద్రవరం రోడ్డులోని తన చెరువుకు ముందున్న మరో చెరువు గట్టుపై రక్తపు మడుగులో నిర్జీవుడిగా పడి



కృష్ణారావు (పాతచిత్రం)

ఉన్న కృష్ణారావు మృతదేహాన్ని కనుగొన్నారు. సీఐ రవికుమార్ సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకుని వీఆర్వో నారాయణ ఆధ్వర్యంలో పంచనామాను నిర్వహించారు. తలపై బలమైన రాడ్డులతో మోదడంతోనే ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు వివరించారు. ఇద్దరి కంటే ఎక్కువ మందే హత్యలో పాల్గొన్నట్లు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. చెరువు కాపలాదారుడు దుర్గారావు కుటుంబంతో సహా పరారీలో ఉన్నాడు. మృతికి కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉన్నట్లు సీఐ తెలిపారు. మృతుడి భార్య సముద్రవేణి ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ మణికుమార్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులకోసం నాలుగు ప్రత్యేక బృందాలను గుడివాడ, గుంటూరు, హైదరాబాద్ ప్రాంతాలకు పంపినట్లు తెలిపారు. 2007 నుంచి 2012 వరకు మండవల్లికి సర్పంచిగా బాధ్యతలను నిర్వహించి, గ్రామాభివృద్ధికి కృషిచేశారు. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె.. ముగ్గురికి వివాహాలు అయిపోయాయి. కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. అంతకు ముందు ఈ హత్య గురించి తెలుసుకున్న మండవల్లి చుట్టుపక్కల గ్రామాలనుంచి పెద్దఎత్తున ప్రజలు సంఘటన స్థలానికి చేరుకున్నారు.



రక్తపుమడుగులో పడిఉన్న కృష్ణారావు మృతదేహం..

మందలింపే హత్యకు కారణమా?

కృష్ణారావుకు చెందిన అయిదెకరాల రొయ్యల చెరువుపై దుర్గారావు భార్య, చిన్నపిల్లాడితో రెండేళ్లుగా కాపలా ఉంటున్నారు. గట్టుపై ఉన్న గొర్రెలను, కోళ్లను, ఇనుప వస్తువులను పలుమార్లు అమ్మి సొమ్ము చేసుకున్నారు. దీన్ని గమనించిన కృష్ణారావు దుర్గారావును, అతని భార్యను గట్టిగా మందలించారు. రొయ్యల సాగులో నష్టం రావడంతో చెరువును వేరే వ్యక్తులకు లీజుకు ఇచ్చేశానని, వెంటనే ఖాళీ చేయాలని మంగళవారం రాత్రి సూచించారు. తన జీతం ఇవ్వాల్సిందిగా కోరగా గొర్రె పోతును అమ్ముకున్న సొమ్ము చెల్లిస్తేనే ఇస్తానని తెగేసి చెప్పారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం కృష్ణారావు ఇంటికి వెళ్లిపోయారు. కసితో రగిలిపోయిన దుర్గారావు తనకు తెలిసిన ఆటోడ్రైవర్లకు ఫోన్‌చేసి ఇంటికి రప్పించుకుని పూటుగా మద్యాన్ని పోయించాడు. ఇతని ఇంటిలో మద్యం బాటిళ్లు లభించాయి. అనంతరం దొంగ దొరికినట్లు ఫోన్‌చేసి చెరువు వద్దకు రావాల్సిందిగా కోరారు. నిజాన్ని గుర్తించని కృష్ణారావు గుడ్డిగా నమ్మి చెరువు వద్దకు వెళ్లి ప్రాణాలను కోల్పోయారు. తన ఇంటిలోనే ఇద్దరు కానిస్టేబుళ్లు అద్దెకు ఉన్నా- వారికి కనీసం సమాచారం ఇవ్వకుండా వెళ్లి అసువులు బాసి విగతజీవుడిగా కనిపించారు.

కల్తీని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

- ▲ ఫోన్ చేసిన వెంటనే పోలీసులు ముందుకొస్తారు
- ▲ కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ఇద్దరి అరెస్టు

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : కల్తీ, నకిలీల తయారీలను అడ్డుకొనేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని ఇన్‌ఛార్జి ఏసీపీ నాయుడు స్పష్టం చేశారు. బుధవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ న్యూరాజరాజేశ్వరిపేటలో నకిలీ, కల్తీ నెయ్యి విక్రేతలను అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు. న్యూరాజరాజేశ్వరిపేటలో లక్ష్మీ ఘీ పేరిట కొలుసు సుబ్రహ్మణ్యం(23), గొరిపర్తి శ్రీనివాసరావు(34)లు సంయుక్తంగా కలిసి నెయ్యి కేంద్రం నడుపుతున్నారని, . ఈ కేంద్రంలో కల్తీ నెయ్యి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సైలు నరేష్‌కుమార్, రామకృష్ణలు సిబ్బందితో దాడులు జరిపినట్లు వివరించారు. సుమారు 100లీటర్లు కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. రకరకాల పేర్లతో నెయ్యి ప్యాకెట్లను మార్కెట్‌లోకి పంపిస్తున్నట్లు చెప్పారు. వాటికి అనుమతులు లేవన్నారు. నెయ్యిలో పామాయిల్ కలిపి కల్తీ చేసి ప్రజారోగ్యాన్ని పాడు చేస్తున్నారన్నారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిందితులను చూపుతున్న ఏసీపీ నాయుడు, పక్కన ఎస్సై నరేష్‌కుమార్

విద్యుత్తు తీగలు తగిలి వ్యక్తి మృతి

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెంలోని గౌడుపాలెంలో బుధవారం జరిగింది. ఎస్ఐ లోవరాజు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి గాలులతో కురిసిన వర్షానికి చెట్టు కొమ్మలు విరిగిపడి విద్యుత్ తీగలు తెగిపోయాయి. బుధవారం తెల్లవారుజామున గౌడుపాలేనికి చెందిన కాటూరి బాబూరావు (45) గేదెలను తోలుకుని వెళుతుండగా విద్యుత్ తీగలు తగిలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందాడు. ఒక గేదె కూడా మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. విద్యుత్ ఏఈ మోహనకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడు బాబురావుకు ఇద్దరు అడపిల్లలు, ఒక బాబు ఉన్నారు. బాబూరావు మృతితో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు. ఎస్ఐ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం బందరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

లారీని వెనుక నుంచి ఢీకొన్న గరుడ బస్సు

16 మందికి గాయాలు

డి.మల్కాపురం (చౌటుప్పల్‌గ్రామీణం) : హైదరాబాద్ - విజయవాడ జాతీయరహదారిపై బుధవారం తెల్లవారుజామున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. విజయవాడలోని ఆటోనగర్ బస్టాండు నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ గరుడా బస్సు (ఏపీ16జెడ్0477) మంగళవారం రాత్రి పది గంటలకు బయలుదేరింది. బుధవారం తెల్లవారుజామున 3:30 నిమిషాలకు దండుమల్కాపురానికి చేరుకుంది. ఈ సమయంలో కృష్ణా జిల్లా అంగలూరకు చెందిన బస్సు డ్రైవర్ వెమన అంకనబాబు ముందన్న లారీ దాటబోతు అదుపు తప్పి వెనుక నుంచి లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బస్సు ఎడమ వైపు ముందు భాగం మొత్తం నుజ్జయినది. ముందు వరసులో కూర్చున్న ప్రయాణీకులు హైదరాబాద్‌లోని మణికొండకు చెందిన పొట్లురి రమాదేవి(56), బండ్లగూడకు చెందిన టెతని ఫణికుమార్(38), గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన డీవీఎన్ రామకృష్ణప్రసాద్(38), తాడేపల్లికి చెందిన పొట్టి రేణుక(24), విశాఖపట్నం జిల్లా కైలాసపురానికి చెందిన అక్కిరేట అప్పలరాజు(47), శోభనాద్రిచార్యులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మరో పది మంది ప్రయాణీకులు స్వల్పంగా గాయపడగా 108 అంబులెన్సులో చౌటుప్పల్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సను నిర్వహించారు. స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నవీన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏడాదిగా తప్పించుకు తిరుగుతున్న

నిందితుడి పట్టివేత

తీర్పు రోజే పరారీ

గవర్నర్‌పేట (విజయవాడ) : భార్యను హత్య చేసిన కేసులో నేరం రుజువు కాగా కోర్టుకు రాకుండా పరారైన ముద్దాయి ప్రళయకావేరి గోవిందును గవర్నర్‌పేట పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నెల్లూరు జిల్లా ఆంజనేయపురం గ్రామానికి చెందిన ప్రళయకావేరి గోవిందు, సుజాతలు భార్యాభర్తలు. వీరిద్దరూ 2013, నవంబరు 29న విజయవాడకు వచ్చి గవర్నర్‌పేట పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న లాడ్జిలో దిగారు. సుజాత లాడ్జి గదిలో హత్యకు గురై ఉండగా లాడ్జి యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు సుజాత భర్త గోవిందే ఈ హత్య చేసినట్లు గుర్తించారు. ఇతనిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఇతనిపై నేరం రుజువు కావటంతో విజయవాడ న్యాయస్థానం ఏడాది ఇతనికి యావజ్జీవ ఖైదు విధించింది. అయితే తీర్పు రోజున గోవిందు న్యాయస్థానానికి రాలేదు. అప్పటి నుంచి ఇతను కనిపించకపోవటంతో ఇతనిపై న్యాయస్థానం నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన గవర్నర్‌పేట పోలీసులు ఇతని కోసం గాలింపు చేపట్టారు. కృష్ణా జిల్లా జి.కొండూరులో ఉన్నట్లు స్పష్టమైన సమాచారం రావటంతో గవర్నర్‌పేట సీఐ పవన్‌కుమార్ నేతృత్వంలో పోలీసు బృందం అతనిని అరెస్టు చేసింది.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 84, రిటైల్ ధర - 99, చికెన్ విత్ స్కిన్ -139, చికెన్ స్కిన్‌లెస్ - 163
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 91, 99, 110 చికెన్ విత్ స్కిన్- 176, చికెన్ స్కిన్‌లెస్- 186

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

డెంగీ లక్షణాలతో

రైల్వే ఉద్యోగి మృతి!

చిట్టినగర్, న్యూస్‌టుడే: డెంగీ లక్షణాలతో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పాతరాజరాజేశ్వరీపేటలో బుధవారం చోటుచేసుకుంది. అడపాల సాంబమూర్తి (46) రైల్వే ఉద్యోగి. పాత రాజరాజేశ్వరీపేట జ్యుడీషియల్ కాలనీలో నివాసం ఉంటున్నారు. గత 15 రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు. కుటుంబ సభ్యులు అతనిని విజయవాడ రైల్వే ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ 10 రోజులకు పైగా చికిత్స పొందారు. జ్వరం తగ్గకపోవడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. అతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. అతని కుటుంబ సభ్యులు మాత్రం డెంగీ వ్యాధితో మృతి చెందారని చెబుతున్నారు. విషయాన్ని స్థానిక కార్పొరేటర్ జయలక్ష్మి నగర పాలక సంస్థ కమిషనర్ నివాస్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆయన నగర పాలక సంస్థ అధికారులను పంపించారు. వారు సాంబమూర్తి ఇంట్లో పరిశీలించారు. రోలులో, పాత టైర్లలో కనిపించిన లార్వా తొలగించారు. అనంతరం బయాలజిస్టు నూకరాజు, కమిషనర్ ఆదేశాల మేరకు సాంబమూర్తికి వైద్యం చేసిన ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో మాట్లాడారు. డెంగీతో చనిపోయాడని తాము చెప్పలేదని, తమ వద్దకు వచ్చే సరికి న్యూమోనియాతో బాధపడుతున్నాడని చెప్పామని, దాని వల్లే చనిపోయాడని వైద్యులు నూకరాజుకు చెప్పినట్లు కార్పొరేటర్ జయలక్ష్మి వెల్లడించారు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటం, తాగునీరు కూడా సక్రమంగా లేకపోవడం వల్లే డెంగీ ప్రబలి సాంబమూర్తి మృతి చెందాడని స్థానికులు సైతం ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది జ్వరాలతో బాధపడుతున్నారని చెప్పారు. జ్వరంతో వై.గిరీశ్వర్(14), ఆచర్ల దేవాంశ్(2), విక్షిత్‌కుమార్(2), మహంతి సాత్విక్ (1 1/2) రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వివరించారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మృతుడు సాంబమూర్తి (పాతచిత్రం)

ప్రకృతి.. ప్రయోజనం



ఈనాడు, అమరావతి

విజయవాడ కేంద్రంగా ప్రయోజ్ స్వచ్ఛంద సంస్థను ఏడాదిన్నర కిందట ప్రారంభించారు. ఫేస్‌బుక్ వేదికగా ఓ గ్రూపును ప్రారంభించి.. సమాజ సేవకు సై అనే యువతను ఒకే దగ్గరకు చేర్చారు. ప్రస్తుతం 50 మంది ఆసక్తి ఉన్న యువత ఈ సంస్థలో చేరారు. వారంతా కలిసి.. పర్యావరణహిత మట్టి గణపతి వినియోగం పెంచేందుకు ప్రచారం చేస్తున్నారు. విద్యాసంస్థలే లక్ష్యంగా ప్రయోజ్ విస్తృత ప్రచారం చేస్తోంది. నగరంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటిలోనూ అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు. తాజాగా వారం కిందట 500 మంది విద్యార్థులతో కలిసి బందరు రోడ్డులో భారీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. విజయవాడ నగరానికి చెందిన మణి పోలవరపు ఈ సంస్థను స్థాపించారు. తర్వాత ఒక్కొక్కరుగా ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు చేరి.. మణితో కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.


ఫేస్‌బుక్ వేదికగా...

- పర్యావరణహిత గణపతి విగ్రహాలపై వినూత్న ప్రచారం
- విద్యాసంస్థల్లో సదస్సులు, ప్రదర్శనలు
- విస్తృత అవగాహన కల్పిస్తున్న యువ స్వచ్ఛంద సంస్థ

ప్రకృతికి తీవ్ర విఘాతం కలిగించే.. ప్లాస్టరాఫ్ పారిస్ రంగుల బొమ్మలపై తీవ్ర స్థాయిలో పోరాడాల్సిన సమయం ఇదని ప్రయోజ్ సభ్యులు యువతను మేల్కొలుపుతున్నారు. యువత ఎక్కువగా గడిపే ఫేస్‌బుక్‌లో



మట్టి విగ్రహాలు వినియోగించాలంటూ ప్లకార్డుల ప్రదర్శన



దీనికోసం ప్రత్యేక పేజీని ఏర్పాటు చేసి.. దానిలో మట్టి గణపతి ప్రతిమలకు మద్దతు తెలిపే వారి సెల్ఫీలను ఉంచుతున్నారు. ఎక్కడికక్కడ రహదారుల పక్కన ఫేస్‌బుక్ సెల్ఫీ కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్ల వద్ద సెల్ఫీలు దిగి.. వాటిని సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇది యువతకు బాగా చేరువవుతోంది. పందిళ్ల వారితోనూ మాట్లాడి.. వారిలోనూ మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఏడాది నగరంలోని 20 పందిళ్ల వారిని ఒప్పించారు. వాళ్లంతా మట్టి బొమ్మలను ఈ ఏడాది ఏర్పాటు చేస్తున్నారు. వినయ్ విస్సమ్‌శెట్టి, ప్రసాద్ పోరిపిరెడ్డి, హమీద్, ఎం.డి.సాజిద్, ఆలపాటి మానస, అంజి బుద్దా, లోచన పువ్వుల, నవీన్ అడుసుమిల్లి, శ్రావణ్‌కుమార్, సాయికుమార్.ఎ, సాయికుమార్ తవ్వ.. తదితరులంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు కూడా వీరంతా కృషి చేస్తున్నారు. దీపావళి సమయంలో మట్టి ప్రమిదలు వాడాలని సూచిస్తున్నారు. పండుగ ఏదైనా.. ప్రకృతికి మేలు చేయాలే తప్ప.. హానికరంగా ఉండకూడదనేది ప్రయోజ్ సభ్యుల ఏకైక లక్ష్యం.

నా వంతుగా ముందడుగు వేశా

– మణి పోలవరపు, ప్రయోజ్ వ్యవస్థాపకుడు



ప్రకృతిని పరిరక్షించుకోకుంటే భవిష్యత్తు తరాలకు బతుకే ఉండదు. అందుకే.. నా వంతుగా నేను ముందుడుగు వేయాలని ప్రయోజ్‌ను స్థాపించాను. పలువురు యువత ముందుకొచ్చి మాతో కలిసి సాగుతున్నారు. ప్రకృతికి విఘాతం కలిగించే అన్ని అంశాలపైనా మేం పోరాటం చేస్తాం. అందరం కలిసి మట్టి ప్రతిమలనే వినియోగిస్తే.. మనకు వేడుక, జీవరాసులకు హాని కలిగించకుండా చేయవచ్చు. ఇదే విషయాన్ని మేం అందరికీ తెలియజేయాలని ప్రయత్నిస్తున్నాం.

అందరి బాధ్యత

– వల్లభనేని ప్రత్యూష, ప్రయోజ్ ఉపాధ్యక్షురాలు




ప్రయోజ్ కార్యక్రమాలు నచ్చి నేనూ చేరాను. ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ఏ ఒక్కరిదో కాదు. ఇది అందరి బాధ్యత అందుకే ప్రయోజ్ కార్యక్రమాలు ఎక్కడ జరిగినా నేను తప్పక పాల్గొంటాను. ప్రస్తుతం గుంటూరులో ఉంటున్నా.. ఏ సమాజహిత కార్యక్రమమైనా వచ్చి వెళుతుంటాను. ఇది నా బాధ్యతగా భావించి.. సహకారం అందిస్తున్నాను. యువత అంతా ఒక్కటిగా కదిలితే సాధించలేని ఏదీ లేదు. అందుకే విద్యాసంస్థల్లో అవగాహన కల్పిస్తున్నాం.



ప్రదర్శన నిర్వహిస్తున్న సభ్యులు, విద్యార్థులు

ఆక్వా సాగులో.. అతివలు





- పురుషులకు దీటుగా రాణిస్తున్న మహిళలు
- ఉన్నత విద్యావంతులైనా ఆక్వాసాగుపై ఆసక్తి

రాష్ట్రంలోనే కాదు.. జిల్లాలోనూ తలసరి ఆదాయంలో ముందున్న ఆక్వారంగంలో అతివలు సైతం రాణిస్తున్నారు. ఈ రంగంలో ఇన్నాళ్లు పురుషులే ఎక్కువగా కనిపించేవారు. కానీ ప్రస్తుతం ఉన్నత విద్యను అభ్యసించిన మహిళలు ఆక్వాసాగుకు ముందుకు వస్తున్నారు. డాలర్ల పంటగా పేరొందిన ఈ రంగంలో నష్టాలు కాదని, కష్టపడి మెలకువలు పాటిస్తూ నూతన సాంకేతికతను వినియోగించుకుంటే లాభాలు ఆర్జించవచ్చని నిరూపిస్తున్నారు. కేవలం సాగులోనే కాకుండా.. వాటికి సంబంధించిన ప్రయోగశాలల నిర్వహణ, మేతల విక్రయాలు, హేచరీల నిర్వహణను కూడా తమ వ్యాపారంలో భాగం చేసుకుంటూ దూసుకుపోతున్నారు. ఆక్వారంగంలో ముందడుగు వేస్తూ మరికొందరికి ఆదర్శంగా నిలుస్తున్న ముగ్గురు ముదితల విజయప్రస్థానమిది.

–న్యూస్‌టుడే, కైకలూరు, ముదినేపల్లి, మండవల్లి



తండ్రిబాటలో ఆక్వా వైపు..

- చేప పిల్లల పెంపకంతోపాటు ఆక్వా రైతుబజార్ నిర్వహణ
- రైతులకు సూచనలు, సలహాలతో సేవలు

డిగ్రీ వరకు చదువుకుని ఆక్వా రంగం వైపు ఆసక్తి చూపి చేపల, రొయ్యల సాగుతో పాటు హేచరీ నిర్వహణ, ఆక్వా రైతుబజార్ పేరిట వ్యాపారాన్ని ప్రారంభించి ఈ రంగంలో కైకలూరుకు చెందిన దూలం వాసవి దూసుకుపోతున్నారు.

బీఎస్సీ చదువుకున్న వాసవి తండ్రి [illegible]తురాజు ఏటుజెడ్ చేప పిల్లల ఎగుమతి కేంద్రం, చేపల సాగును ఔపోసన పట్టిన ఆమె వివాహానంతరం కూడా భర్త గోవర్ధ శ్యామ్‌తో కలిసి ఆక్వా సాగు, వ్యాపారం నిర్వహిస్తూ అబ్బురపరుస్తున్నారు. మొదట్లో సుమారు అయిదేళ్లపాటు చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంపై దృష్టిపెట్టి పిల్లల నాణ్యత, నీటి నాణ్యత, స్పాన్ (గుడ్డు) నుంచి పిల్ల తయారీ తదితర విషయాలపై పట్టు సాధించారు. ఆ తరువాత హేచరీ ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి కృషిచేశారు. దేశంలోని అనేక ప్రాంతాలకు ఇక్కడి నుంచి చేప పిల్లలను ఎగుమతి చేశారు. కైకలూరు మార్కెట్‌లోని దుకాణాల్లో గత ఏడాది ఆక్వా రైతుబజార్‌ను ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన, తక్కువ ధరకు మందులను విక్రయించడమే కాకుండా రైతు సమస్యను ప్రయోగశాలలో పరిశీలన జరిపించి.. చక్కటి సూచనలు, సలహాలు ఇస్తూ ఆకట్టుకుంటున్నారు. వ్యాపారాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసుకుంటూనే, తాను సాగు చేస్తున్న చేపలు, రొయ్యల చెరువుల్లోని సమస్యలను తానే పరిష్కారం చేసుకుంటున్నారు. రైతుల చెరువుల వద్దకు వెళ్లి తగు సలహాలు ఇస్తున్నారు.



వాసవి, ఆక్వా రైతు- వ్యాపారి, కైకలూరు

ఆసక్తి ఉంటే లాభాలు సాధ్యమే

ఆక్వా సాగుపై శ్రద్ధ అవసరం. ఆసక్తి, శ్రద్ధ ఉంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించడం సాధ్యమే. అన్ని రంగాల్లో మాదిరిగానే ఆక్వా రంగంలోనూ పురుషులకు దీటుగా మహిళలు రాణించవచ్చు. వ్యవసాయంలాగా ఆక్వా కూడా కష్టమైనదే. అయినా ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యం ఉండాలి.

– దూలం వాసవి, కైకలూరు

చదువుకు సార్థకత

- అధ్యాపకురాలిగా లేని తృప్తి ఆక్వాలో ఉంది
- రొయ్యల పెంపకంపై ఆసక్తితో ముందడుగు

ఉన్నత విద్యావంతులైనా శీతల గదుల్లో ఉద్యోగాలు చేయాలని ఏనాడూ భావించలేదామె. పురుషులతో పోటీపడుతూ క్షేత్రస్థాయిలో ఆక్వాసాగులో రాణించటమే లక్ష్యంగా.. మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు ముదినేపల్లి మండలం వడాలికి చెందిన వీరమల్లు వీరస్వరూప.

ఎమ్మెస్సీ, ఎంఫిల్ పూర్తి చేసిన వీరస్వరూప తన మేనమామనే సుమారు 17 ఏళ్ల కిందట వివాహం చేసుకున్నారు. దురదృష్టం వెంటాడటంతో రహదారి ప్రమాదంలో పెళ్లయిన కొంత కాలానికి భర్త మృతిచెందారు. తన కుమార్తెను దృష్టిలో ఉంచుకుని విజయవాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో జువాలజీ అధ్యాపకురాలిగా పదేళ్లు పనిచేశారు. తాను చదివిన చదువుకు న్యాయం జరగడం లేదని భావించి, జీవరాశుల్లో ఒకటైన రొయ్యల పెంపకంవైపు అడుగులు వేశారు. మూడేళ్ల క్రితం తండ్రి, మాజీ ఎంపీపీ వీరమల్లు నరసింహారావు, చిన్నాన్నలతో పాటు ఆమె పెదకామనపూడి శివారు తూర్పుపాకల్లో సుమారు పదెకరాల్లో రొయ్యలు సాగు చేపట్టారు. ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులు, సాంకేతికతను అందిపుచ్చుకుంటే ఆక్వాసాగులో రాణిస్తున్నారు. తనతో పాటు తండ్రి, చిన్నాన్నలతో పాటు బంధువులు ఇదే రంగంలో ఉండటంతో వారికి అండగా నిలవటానికి శ్రీహరిపురంలో ఏడాది క్రితం ఆక్వా దుకాణాన్ని ప్రారంభించారు. సాగుకు అవసరమైన మందులు, మేతలు విక్రయిస్తూనే రొయ్యలసాగు చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్టమాలజీలో ఎంఫిల్‌ను నాగార్జున యూనివర్సిటీ ద్వారా చేస్తున్నారు.



నీటిలోని లవణాలను పరీక్షిస్తున్న స్వరూప

అధ్యయనానికి అవకాశమెక్కువ

చదివిన చదువుకు ఈ రంగంలో ఉండటం వల్ల సార్థకత కనిపిస్తోంది. రొయ్యల పెంపకం ద్వారా వాటిని అధ్యయనం చేయటం సులభంగా మారింది. ఆక్వా సాగులో పురుషులే కాదు మహిళలూ రాణించటం పెద్దకష్టమేమీ కాదు. ఆసక్తి ఉంటే ఆక్వాసాగు అన్ని రంగాల్లోకి ఉన్నతమైనదే.

– వీరమల్లు వీరస్వరూప, వడాలి

పాతికేళ్లుగా అన్నీ తానై..

- ఆక్వారంగంలో అలసట లేని పయనం
- కుటుంబాన్ని ముందుకు నడిపిన మహిళ..



మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించవచ్చునని మరోసారి నిరూపించారు. అదీ పురుషులకే ఎంతో కష్టతరమైన ఆక్వారంగాన్నే ఆసరాగా చేసుకుని విజయాన్ని సాధించారు మండవల్లి మండలం పులపర్రుకు చెందిన బలే వెంకటరమణ. ఒక పక్క వడ్డీలతో వెంటాడుతున్న అప్పులు.. మరో పక్క వికలాంగుడైన భర్త.. బంధువుల సహకార లేమి సైతం లెక్కజేయలేదు.. ఆక్వా రంగాన్నే ఆసరాగా చేసుకుని ముందుకు కదిలారామె. మగవారికి ఏమాత్రం తీసిపోనని నిరూపిస్తున్నారు. ఆమెకు తన పదహారో ఏట గ్రామానికి చెందిన బలే తిరుపతయ్యతో వివాహమైంది. తిరుపతయ్యకు అప్పటికే అంగవైకల్యం ఉంది. దీంతోపాటు ఫిట్స్‌తో ఇబ్బంది పడుతుండేవాడు. తిరుపతయ్య తండ్రి నుంచి సంక్రమించిన ఐదెకరాల చేపల చెరువును మొదట్లో చేసే వీల్లేకపోవడంతో లీజుకు ఇచ్చేయాలని నిర్ణయించుకున్నారు. కాని లీజుకు ఇచ్చే బదులు తానే చేపల సాగు చేస్తానని ముందుకు వచ్చారు వెంకటరమణ. 26 ఏళ్లుగా ఆ మహిళ ఆక్వారంగంలోనే కుటుంబాన్ని పోషించుకుంటూ ముందుకు సాగారు. కనీసం చెరువుపై జీతానికి ఒక్క పాలేరును పెట్టకుండానే అన్ని సొంతంగా తానే చేసుకున్నారు. చేపల సాగుతోనే రూ.10 లక్షల అప్పులను సైతం చెల్లించి, మరో రూ.10 లక్షలతో డాబా ఇళ్లను నిర్మించారు. 2013లో భర్త తిరుపతయ్య మృతి చెందినా ఏమాత్రం చలించకుండా కుమార్తె, కుమారుడిని చదివించి, ఇరువురికి వివాహాలు చేశారు. వరుస పెళ్లిళ్లు, రొయ్యల సాగులో నష్టాలతో ప్రస్తుతం రూ.10 లక్షలు అప్పులున్నాయని వివరించారు. తన ప్రాణం ఉన్నంతవరకు ఆక్వా సాగుచేస్తానని రమణమ్మ తెలిపారు.

సమస్యలను ఎదురొడ్డి..



సమస్యలకు భయపడకుండా ఎదురొడ్డి ఆక్వాసాగు చేయాలని నిశ్చయించుకున్నాను. అప్పులు వెంటాడుతున్నా.. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చెరువును ఇతరులకు లీజుకు ఇవ్వలేదు. సొంతంగానే కూలివాళ్లను కూడా పెట్టకుండా చేశాను. దానిలో వచ్చిన డబ్బు ద్వారానే అప్పులు తీరుస్తూ.. ఇంటిని నిర్మించాను. పిల్లలిద్దరికి పెళ్లిళ్లు చేశాను.. ఆక్వారంగాన్ని ప్రాణం ఉన్నంతవరకు విడిచిపెట్టేది లేదు.

– బలే వెంకటరమణ, ఆక్వారైతు పులపర్రు

సాధన చేస్తే...

ఎయిర్ ఫోర్సు కొలువు మీదే!

ఒక్కో జిల్లాలో 400 మందికి ..

మొత్తం 400 పోస్టులకుగాను ఒక్కో జిల్లా నుంచి 400 మంది చొప్పున నిరుద్యోగ అభ్యర్థుల్ని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, యువజన వ్యవహారాల శాఖ సంయుక్తంగా ఎంపిక చేసి ఆయా జిల్లాల్లో శిక్షణ ఇస్తున్నాయి. రాత పరీక్షలో అర్థమెటిక్స్, రీజనింగ్, జనరల్ నాలెడ్జి, ఆంగ్ల సబ్జెక్టుల్లో అభ్యర్థుల సామర్థ్యాలు కొలవనున్నారు. 50 మార్కులకు నిర్వహించే రాత పరీక్షలో కనీసం 37 మార్కులు సాధించిన వారిని మాత్రమే ఉత్తీర్ణులయినట్లుగా ప్రకటిస్తారు. క్రీడా సామర్థ్య పరీక్షల అనంతరం రాత పరీక్ష, బృంద చర్చ, ఇంటర్వ్యూ ఉంటుంది.

న్యూస్‌టుడే – పెడన గ్రామీణం

- ఏపీఎస్ఎస్‌డీసీ, యువజన వ్యవహారాల శాఖ శిక్షణ
- 9 నుంచి 12 వరకూ ఎంపికలు

ఎయిర్‌మెన్ నాన్ టెక్నికల్ పోస్టుల్లో నియామకానికి భారత వైమానిక దళం రంగం సిద్ధం చేస్తోంది. వచ్చే నెల 9 నుంచి 12వ తేదీ వరకు విజయవాడలో ఎంపికలు నిర్వహించనుంది. ఈ ఎంపికల్లో జిల్లా అభ్యర్థులు విజయం సాధించే విధంగా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, యువజన వ్యవహారాల శాఖ సంయుక్తంగా శిక్షణ నిర్వహిస్తున్నాయి. ఇందుకుగాను మచిలీపట్నం, విజయవాడ తదితర కేంద్రాల్లో ఇంటర్మీడియేట్ అర్హతగల నిరుద్యోగ అభ్యర్థులకు శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశాయి. ఎంపికైన వారికి శారీరక దారుఢ్య పరీక్షలు, రాత పరీక్షలకు సిద్ధం చేస్తూ ప్రస్తుతం శిక్షణ ఇస్తున్నాయి.

రెండు విధానాల్లో ..

వైమానిక వై క్యాడర్ కమాండో 400 పోస్టులకుగాను శారీరక దారుఢ్య పరీక్షలు, రాత పరీక్షకు సంబంధించి ఇబ్రహీంపట్నం సమీప కేతన కొండ సీబీఆర్ అకాడమీలో రెసిడెన్షియల్ విధానంలో, విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల, కేబీఎన్ కళాశాలల్లో నాన్ రెడిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 10 నుంచి తరగతి గది శిక్షణ ప్రారంభంకాగా, సెప్టెంబర్ 9 వరకు కొనసాగనుంది. అనంతరం శిక్షణ పొందిన అభ్యర్థులంతా 9 నుంచి 12వ తేదీ వరకు ఎయిర్‌ఫోర్స్ నిర్వహించే ఎంపికకు హాజరవుతారు. విశాఖ, విజయనగరం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి విజయవాడలో నాలుగు రోజులపాటు ఎంపిక నిర్వహిస్తారు.



శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

శిక్షణ ఇలా..

ఎయిర్ మెన్ నాన్ టెక్నికల్ పోస్టుల్లో చేరేందుకు విజయవాడలో సెప్టెంబర్ 9న పరుగు పందెం నిర్వహిస్తారు. దీనిలో ఎంపికయిన వారికి 10న బృంద చర్చ, 11న రాత పరీక్ష, 12న తుది ఎంపిక నిర్వహిస్తారు. తొలుత పరుగు పందెంలో నెగ్గాలి. ఇందుకు అభ్యర్థుల శారీరక సామర్థ్యం మెరుగుపరిచేలా ఉదయం 5 నుంచి 7 గంటల వరకు జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. రాత పరీక్ష కోసం ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు తరగతి గది శిక్షణ అందిస్తున్నారు. సాయంత్రం 5 రాత్రి 7 గంటల వరకు మైదానంలో ఇతర అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు.

పక్కాగా తర్ఫీదు

అభ్యర్థులకు అన్నిరకాలుగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. రాత పరీక్ష, శారీరక దారుఢ్య పరీక్షకు పక్కాగా శిక్షణ ఇస్తున్నాం. విజయసాధనే లక్ష్యంగా అభ్యర్థులు కష్టపడాలి.

– డాక్టరు ఎన్.శైలజ, ప్రిన్సిపల్ కన్సల్టెంట్, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ

వ్యర్థం.. అర్థవంతంగా!

- అందుబాటులోకి ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం
- స్వచ్ఛభారత్ దిశగా ఉంగుటూరు

ఉంగుటూరు, న్యూస్‌టుడే

పల్లెల్లోకి అడుగు పెట్టగానే ఎక్కడ చూసినా కళ్లకు కట్టేది వ్యర్థాలే. రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో నెలల తరబడి చెత్త పేరుకుపోయి, అపరిశుభ్రత తాండవిస్తుంది. మండల కేంద్రాలతో సహా దాదాపుగా ఏ పంచాయతీలోనూ డంపింగ్ యార్డులు లేకపోవడంతో ఈ పరిస్థితులు అనివార్యంగా మారాయి. ఫలితంగా పందులు, దోమలు, ఈగల స్వైరవిహారం, ఆ వెంటే అంటువ్యాధులు ప్రబలడం పరిపాటిగా తయారైంది. స్వచ్ఛభారత్ నేపథ్యంలో దీని ప్రక్షాళనకు ప్రభుత్వాలు నడుంబిగించాయి. ఇందులో భాగంగా ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాల ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభించారు. గన్నవరం నియోజకవర్గంలోని మూడు మండల కేంద్రాల్లో వీటి నిర్మాణం చేపట్టారు. వీటిల్లో ఉంగుటూరు కేంద్రం ఆదర్శనీయంగా అడుగులు వేస్తోంది.

సువిశాల స్థలంలో : ఉంగుటూరులో 2011 లెక్కల ప్రకారం 2,333 మంది జనాభా ఉన్నారు. గ్రామాన్ని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దత్తత తీసుకోవడంతో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ఇక్కడ ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రం మంజూరు కాగా 1.83 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. రూ.3.90 లక్షల వ్యయంతో నిర్దేశిత నమూనా ప్రకారం కేంద్రాన్ని నిర్మించారు. గ్రీన్ అంబాసిడర్లుగా పేర్కొనే ఇద్దరు ప్రతి రోజూ వీధుల్లో తిరుగుతూ చెత్తను సేకరించి, ఘన వ్యర్థ కేంద్రానికి తరలిస్తున్నారు. మరో అయిదుగురు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించడం, వ్యర్థాల తరలింపు, నిర్వహణను పర్యవేక్షిస్తుంటారు. గ్రామంలో వివాహాలు జరిగినప్పుడు ముందస్తుగా సమాచారమిస్తే రిక్షాలను ఏర్పాటు చేసి చెత్తను తరలించే కార్యాచరణ కూడా చేపట్టడం విశేషం.

పక్కాగా నిర్వహణ : ఎస్.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి

ఘనవ్యర్థ కేంద్రం నిర్వహణ పక్కాగా ఉండేలా ఏర్పాట్లు చేపడుతున్నాం. రాబోయే రోజుల్లో అన్ని వ్యర్థాలను సేకరిస్తాం. తద్వారా వీధుల్లోనూ, ఇళ్లల్లోనూ చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. కేంద్రానికి అప్రోచ్ రహదారి, రాత్రి కాపలాదారు, అతను ఉండేందుకు వసతి వంటివి అందుబాటులోకి రానున్నాయి. ప్రజలు దీని లక్ష్యాన్ని అర్థం చేసుకుని సహకరించాలి.



చెత్తను సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్లు



వర్మీ కంపోస్టు తయారీకి వీలుగా..

స్వచ్ఛ గ్రామంగా

ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రం అంటే మొదట అవగాహన లేకపోవడంతో ఏదోలే అనే భావన ఉండేది. కానీ అందుబాటులోకి వచ్చిన తర్వాత చేపడుతున్న కార్యాచరణ మంచి ఫలితాన్నిస్తుంది. గ్రామం మొత్తం పరిశుభ్రంగా మారేందుకు ఆస్కారం ఏర్పడటంతో పాటు, పంచాయతీకి ఆదాయం లభిస్తుంది. భవిష్యత్తులో ఇది ఉపయుక్తంగా ఉంటుంది.

- కె. వరప్రసాద్, సర్పంచి, ఉంగుటూరు

ఉభయ కుశలోపరి

పశువుల పేడను పిట్లలో వేసి వర్మీ ఎరువు తయారు చేసే ప్రక్రియ ఇటు రైతులకు, అటు పంచాయతీకి ప్రయోజనకరంగా మారింది. ఉదాహరణకు 100 కిలోల పేడ కుప్ప నుంచి 30 కిలోల వర్మీ ఎరువు తయారవుతుంది. 45 రోజుల తర్వాత ఇది అందుబాటులోకి వస్తుంది. ఇందులో సగం రైతుకు, మిగతా సగం పంచాయతీకి చెందుతుంది. పంచాయతీ వాటాగా వచ్చిన ఎరువుని కిలో రూ.15కు విక్రయిస్తారు. తద్వారా ఆదాయం సమకూరుతుంది.

Junior Inter
STUDY PLAN
CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Writer:
A.N.S. Sankara Rao
Subject Expert



Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6
2) Hydrogen bond, types
3) Dipole moment def., applications
4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v = R$ 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-*Al* alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.
4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?



రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం.మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్తింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నెరవేరినట్లే.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

చెస్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



బేబీ జాహ్నవిని అభినందిస్తున్న యాజమాన్యం

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: బెజవాడ చెస్ అకాడమీ వారు నిర్వహించిన చెస్ పోటీల్లో స్థానిక లిటిల్‌ఫ్లవర్ విద్యార్థిని ప్రతిభ చాటుకుంది. పాఠశాలకు చెందిన ఎం.బేబీజాహ్నవి జూనియర్స్ విభాగంలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నవీన్‌కృష్ణ తదితరులు బేబీజాహ్నవిని బుధవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

రైతుల కోసమే గ్రామసభలు


గ్రామసభలో పాల్గొన్న అధికారులు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మీ ఇంటికీ మీ భూమి కార్యక్రమంలో రైతుల నుంచి వచ్చే అర్జీల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దారు నారదముని అన్నారు. మండల పరిధిలోని గోకవరం, తపిశిపూడి గ్రామాల్లో మీ ఇంటికీ మీ భూమి గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ రైతులు ఇచ్చే అర్జీల్లో చాలా వరకు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు వివరించారు. కొన్ని అర్జీలను పరిష్కరించినట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామసభలకు సంబంధించి రైతుల నుంచి 10 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఏఆర్ఐ అనూరాధ,ఆయా గ్రామాల వీఆర్వోలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రుల పులిబిడ్డ టంగుటూరి

ఘనంగా జయంతి వేడుకలు



సదస్సులో మాట్లాడుతున్న మస్తాన్‌ఖాన్

గొడుగుపేట,న్యూస్‌టుడే: ఆంధ్రుల పులిబిడ్డ టంగుటూరు ప్రకాశం పంతులు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు వివిధ సంస్థల ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన సేవలు కొనియాడుతూ నివాళులు అర్పించారు. పట్టణ పురపాలకసంఘ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాదు పలువురు అధికారులతో కలిసి టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పామర్తి నరేష్, మేనేజర్ ఎం.లక్ష్మి, ఆర్వో సమ్మెట వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

★మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో జీవి సూర్యనారాయణ వివిధశాఖల అధికారులతో కలిసి టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. న్యాయవాదులసంఘ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కోగంటి సాయిమోహనరావు, సంఘ కార్యదర్శి కె.రాజ్‌గురు, ఎమ్‌వీఎస్ రామచంద్రమూర్తి, శివరాము, లలితకుమారి, ఫణికుమార్ తదితరులు పాల్గొని ప్రకాశం పంతులకు నివాళులు అర్పించారు.

★ లేడియాంప్తిల్ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు సీహెచ్ సత్యసాయి, ఎన్.సుందరరావు, టి. దుర్గామహాలక్ష్మిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.


హిందు కళాశాలలో ..


ర్యాలీలో పాల్గొన్న లేడియాంప్తిల్ విద్యార్థులు

★ దేశాయిపేట హుస్సేని స్కూల్లో నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులసంఘ అధ్యక్షుడు మస్తాన్‌ఖాన్, జిల్లాగ్రంథాలయసంస్థలో ఉప గ్రంథాలయాధికారి నగేష్, చల్లరస్తాసెంటరులో సామాజిక కార్యకర్త మైనంపూడి సాయిబాబు , రాష్ట్రీయబ్రాహ్మణసంఘటన ఆధ్వర్యంలో రామానాయుడుపేటలోని సంఘ కార్యాలయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా సమన్వయకర్త బాలాజీసువర్ణకుమార్, నియోజకవర్గ సమన్వయకర్త పీవీ ఫణికుమార్, హిందూకళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జి.శ్రీనివాసబాబుఆధ్వర్యంలో ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు.

శిథిల భవనం తొలగింపునకు చర్యలు



పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పోతేపల్లి పంచాయతీ పరిధిలోని ఉల్లిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉన్న శిథిల భవనాన్ని కూల్చివేయాలని మచిలీపట్నం మండల పరిషత్ అధికారికి తెలియజేసినట్లు సర్వశిక్షా అభియాన్ కార్యనిర్వాహక ఇంజినీరు తెలిపారు. ఇటీవల 'ఈనాడు' మినీలో 'క్షణక్షణం..భయం భయం' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎస్‌ఎస్‌ఏ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ నిబంధనలను అనుసరించి 26 మంది విద్యార్థులుంటే ఒక తరగతి గది సరిపోతుందని, శిథిల భవనాన్ని మాత్రం విద్యార్థుల రక్షణార్థం పడగొట్టించాలని ఎంపీడీవో కార్యాలయానికి లేఖ పంపించినట్లు పేర్కొన్నారు.

ముగిసిన ఆరాధనోత్సవాలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

గొడుగుపేట,న్యూస్‌టుడే: అంతరించి పోతున్న కళలను కాపాడేందుకు తెలుగుభాషా సాంస్కృతిక సమాఖ్య చేస్తున్న కృషిని పలువురు వక్తలు ప్రశంసించారు. పట్టణంలోని ఈడేపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆదిభట్ల నారాయణదాసు ఆరాధనోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న పెనుబోతు వెంకటేశ్వరరావు, భవిష్యలు సమాఖ్యసేవలను కొనియాడారు. బండి వెంకటనాగలక్ష్మి హరికథ-సామాజిక స్పృహ అనే అంశంపై ప్రసంగించారు. తాడేపల్లిగూడెంకు చెందిన నేమాని నాగలక్ష్మి భాగవతారిణి చేసిన హరికథాగానం శ్రోతలను అలరించింది. మడమల రాంబాబు మాట్లాడుతూ నేటితరానికి నారాయణదాసు సేవలు అందించాల్సిన బాధ్యత గురించి వివరించారు. ప్రముఖ హరికథకులు చందుభాస్కరరావును సమాఖ్య తరపున సన్మానించారు. అప్పినేడి పోతురాజు, దత్తాత్రేయశర్మ, గుడిపూడి రాధికారాణి, ప్రమీల, మహాలక్ష్మి తదితరులు ప్రసంగించారు. శిరీష ఆలపించిన భక్తిగీతాలు సభికులను ఆకట్టుకున్నాయి.

వరి నాట్లలో మెలకువలు



ఖరీఫ్ వరినాట్లలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించడంతో పాటు చీడపీడలను తగ్గించుకోవచ్చని అనంతపురం గ్రామీణ వ్యవసాయాధికారి జె.వాసుప్రకాష్ వివరించారు.

- ★ వరినారు నాటేందుకు వారం రోజుల ముందు 5 సెంట్ల నారుమడిలో 1.5 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలి. దీంతో ప్రధాన పొలంలో నాటిన 25 రోజుల వరకు ఆకుముడత, ఇతర చీడపీడలు ఆశించవు.
- ★ పచ్చిరొట్ట పైర్లను విత్తి, 40-45 రోజుల్లో కలియదున్నాలి. పచ్చిరొట్ట ఎరువు బాగా కుళ్లడానికి ఎకరాకు 100 కిలోల సింగిల్‌సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి.
- ★ దమ్మును కేజ్ వీల్స్‌తో కాకుండా, రొటవేటర్‌తో చేసుకోవాలి. కేజ్‌వీల్స్‌తో చేయడంవల్ల పొలం గుంతలుగా తయారవుతుంది. రొటవేటర్‌తో దమ్ము చేస్తే నేల చదునుగా తయారవుతుంది. నీటి యాజమాన్యానికి అనువుగా ఉంటుంది.
- ★ వరి చివరి దమ్ములో ఎకరానికి 50 కిలోల డీఏపీ, 20 కిలోలు పొటాష్, 10 కిలోల యూరియా వేసుకోవాలి. పొలంలో జింక్‌లోపం ఉంటే.. ఎకరాకు 20 కిలోల జింకుసల్ఫేట్ వేసుకోవాలి. ప్రధాన ఎరువులకు జింకు వేయడానికి కనీస వ్యవధి మూడ్రోజులు ఉండాలి.
- ★ నాట్లు వేసే సమయంలో దీర్ఘకాలిక రకాలైతే చదరపు మీటరుకు 30 కుదుళ్లు, మధ్యకాలిక రకాలైతే 45 కుదుళ్లు, స్వల్పకాలిక రకాలైతే 55 కుదుళ్లు నాటుకోవాలి.
- ★ వీలైనంత వరకు 25 రోజుల వయస్సు నారును నాటుకోవడం మంచిది. కుదురుకు 2 లేదా 3 మొక్కలు ఉండేలా చూసుకోవాలి.
- ★ నాట్లు వేసిన వారం రోజులలోపు 2 మీటర్ల ఎడంగా కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల పైరుకు గాలి, వెలుతురు బాగా సోకుతుంది. చీడపీడల ఉధృతి ఉండదు. ఈ సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించవచ్చు.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు



మొక్కజొన్న ఆహార పంటగానే గాక దాణాగా, పశువుల మేతగా, పరిశ్రమల్లో ముడి సరుకుగా ఉపయోగపడుతుంది. కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకుంటే కాండం తొలిచే పురుగు ఆశించకుండా మంచి దిగుబడి సాధించి, మంచి లాభాలు పొందవచ్చని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.చిట్టిబాబు తెలిపారు.

కాండం తొలిచే పురుగు

- ★ మొక్క మొలకెత్తిన 10 నుండి 40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది.
- ★ దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి.
- ★ ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.
- ★ కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.
- ★ లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వు ఎండిపోతుంది. మొవ్వు చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.
- ★ కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.


నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

- ★ పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.
- ★ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.
- ★ పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

మత్స్యకార మిత్ర

గంగపుత్రులకు విపత్తు హెచ్చరిక





కడుపు నింపుకోవడం కోసం నిత్యం కడలి అలలతో పోరాటం చేస్తూ జీవనం సాగిస్తుంటారు గంగపుత్రులు. వేటకు వెళ్తేకానీ బతుకునావ ముందుకు సాగని పరిస్థితి. అలాంటి వారికి అండగా ఉంటూ అవసరాలు తీర్చేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సమాచారం అందించాలన్న లక్ష్యంతో ఎం.ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, (ఇన్‌కాయిస్) భారత జాతీయ మహాసముద్ర సమాచార వ్యవస్థ, క్వాల్‌కామ్ సంస్థలు కలిసి సరికొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాయి. ఎఫ్‌ఎఫ్‌ఎంఎ(ఫిషర్ ఫ్రెండ్ మొబైల్ అప్లికేషన్) అనే యాప్ తయారుచేసి మత్స్యకారులకు సేవలు అందిస్తున్నారు.

న్యూస్‌టుడే, గొడుగుపేట (మచిలీపట్నం): జిల్లాతో పాటు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని మత్స్యకారులకు ఈ యాప్‌ను ఉపయోగించుకుని వేటను సులభతరం చేసుకున్నారు. ఆయా జిల్లాల్లోని 30 సముద్రతీర గ్రామాల్లోని 2వేల మంది మత్స్యకారులు ఈ యాప్ సేవలను వినియోగించుకుంటున్నారు. మత్స్యకారులకు ఉపయోగపడే అవసరాలను గుర్తించి సురక్షితవేట పద్ధతులు, చేపల సమాచారం, ప్రకృతి విపత్తులు తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఈ యాప్ ముందుగానే మత్స్యకారులకు అందజేస్తూ వారికి ఆసరాగా నిలుస్తోంది.

సముద్రస్థితి సమాచారం

సాధారణంగా మత్స్యకారులు వేటకు వెళ్లారంటే తిరిగి వచ్చేదాకా కుటుంబ సభ్యులు గంగమ్మకు పూజలు చేస్తూ గుండెదిటవు చేసుకుని వారికోసం ఎదురుచూస్తూ ఉంటారు. ఒకో పడవపై 8మంది మత్స్యకారులు వేటకు వెళ్తుంటారు. వాతావరణంలో మార్పులను బట్టి సముద్రపు స్థితికూడా మారుతుంది. ఒక్కో వాతావరణ పరిస్థితుల సమాచారం తెలియక మత్స్యకారులు ప్రమాదానికి గురవుతుంటారు. అదే ఈ యాప్ అందుబాటులో ఉంటే ప్రతి ఆరు గంటలకు ఓ సారి 48 గంటల ముందస్తు సముద్ర వాతావరణ సమాచారం. అలల ఎత్తు, గాలి వేగం, గాలివీచే దిశ లాంటి అంశాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవచ్చు. తద్వారా ఒడ్డుకు సురక్షితంగా చేరుకోవచ్చు.



మత్స్యకారులు వేటకు వెళ్లారంటే పది నుంచి పదిహేను రోజులు సముద్రంపైనే గడపాల్సి వస్తుంది. అలాంటి సమయంలో ఒక్కోసారి ప్రకృతి విపత్తులు సంభవిస్తుంటాయి. తుపానులు వస్తే సముద్రం మధ్యలో ఉన్నవారు తీరం చేరడానికి నానా అవస్థలు పడుతుంటారు. అలలు అధికమైనా, తుపానులు ఏర్పడినా ముందస్తుగా ఆయా మత్స్యకారులకు సమాచారాన్ని ఈయాప్ చేరవేస్తుంది. దీంతోపాటు ఆయా ప్రాంతాల ఉష్ణోగ్రత, వర్షపాతం వివరాలు కూడా తెలుసుకోవచ్చు.

ఎక్కడ ఉన్నాం.. ఎంత దూరంలో ఉన్నాం

సముద్రంలో చేపలు వేటసాగించే సమయంలో మత్స్యసంపద దొరకకపోతే మత్స్యకారులు అలా వేటసాగిస్తూ చాలా దూరం వెళ్లిపోతుంటారు. ఆ సమయంలో వారు ఏ తీరానికి దగ్గరగా ఉన్నారో ఎంత దూరంలో ఉన్నారో తెలుసుకోవడానికి ఇబ్బందులు పడుతుంటారు. కొన్ని సమయాల్లో ఒక తీరానికి చేరాల్సింది వేరొక తీరానికి వెళ్లిపోయిన సందర్భాలు కూడా ఉంటాయి. జీపీఎస్ పరికరాలు అందుబాటులోకి వచ్చినా చిన్న పడవలు ఉన్న మత్స్యకారులు వాటిని కొనుగోలు చేయలేని పరిస్థితి. ఈయాప్ ఉంటే జీపీఎస్ కూడా అందుబాటులో ఉన్నట్లే. చరవాణిలోని ఈ యాప్ ద్వారా అక్షాంశం, రేఖాంశాలను బట్టి ఆయా ప్రాంతాల తీరాలను సులువుగా తెలుసుకోవచ్చు. మత్స్యకారులు తరచుగా వేటసాగించే ప్రాంతాలు, దగ్గరలోని తీరాలను ఒకసారి దీంట్లో నిక్షిప్తం చేసుకుంటే ఉన్న ప్రాంతం నుంచి వేరొక ప్రాంతం ఎంతదూరంలో ఉన్నది తెలుసుకుని చేరాల్సిన రేవుకు సులభంగా చేరుకోవచ్చు.

హార్బర్ ప్రదేశాలు

రాష్ట్రంలో సముద్రతీర ప్రాంతం ఎక్కువ. జిల్లాలోనే 111 కిలోమీటర్ల సముద్రతీరప్రాంతం ఉంది. పెద్ద హార్బర్లతోపాటు పోర్టులు కూడా ఉన్నాయి. సముద్రంలో వేటకు వెళ్లిన తరువాత ఏ పోర్టుకు ఎంత దూరంలో ఉన్నామో, దగ్గరలో ఏదైనా హార్బర్ ఉందా అన్నది తెలుసుకోవడం కష్టం. కానీ ఈ యాప్ ఉంటే రాష్ట్రంలో ఉన్న హార్బర్‌లు, పోర్టులు తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చు.



యాప్‌పై మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్న స్వామి నాథన్ ఫౌండేషన్ ప్రతినిధులు

మత్స్యసంపద ఎక్కడ ఉందో?

గంగపుత్రులు వేటకు వెళ్తారు కానీ ఒకో సారి వారు ఆశించిన మేర చేపలు దొరక్క నిరాశతో వెనుదిరిగి వస్తుంటారు. అదే ఎఫ్‌ఎఫ్‌ఎంఎ యాప్ ఉంటే. వారు వేటకు వెళ్లేముందే సాధారణ చేపలతోపాటు ట్యూనా తదితర రకాల మత్స్యసంపద ఏ తీరంలో ఎంత దూరంలో ఎంత లోతులో ఉన్నది తెలుసుకోవచ్చు. అలా ముందుగానే చేపల సమాచారం తెలుసుకుని వేటకు వెళ్లి మత్స్యసంపదను దక్కించుకోవచ్చు. ఈ యాప్‌ను ఉపయోగించుకుని ఎంతోమంది మత్స్యకారులు ముందుగానే చేపల సమాచారం తెలుసుకుని లబ్ధిపొందుతున్నారు. అలాగే ప్రభుత్వం వీరికి కల్పిస్తున్న పథకాలు, చేపల ధరలు ఎక్కడ ఎలా ఉన్నాయనే వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

చాలా ఉపయోగం



ఎఫ్‌ఎఫ్‌ఎంఏ మత్స్యకారులకు చాలా ఉపయోగకరంగా ఉంది. ప్రతిరోజూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని మాకు చేరవేస్తుంది. ఎక్కువ మంది వినియోగించుకుంటున్నారు. ట్యూనాల సమాచారం మాత్రం స్పష్టంగా ఉంది. సముద్ర వాతావరణం, ప్రభుత్వ పథకాలు ఇలా మత్స్యకారులకు అవసరమైన సమాచారాన్ని అంతటిని అందిస్తుంది. **- ఎం.రవికుమార్, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు**

ఆయిల్‌ఖర్చు ఆదా అవుతుంది



నాకు చిన్నబోటు ఉంది అదే మా కుటుంబానికి జీవనాధారం. నాతోపాటు చిన్న పడవలు ఉన్న వారెవ్వరికీ జీపీఎస్‌లు లేవు. ఈ యాప్ సాయంతో జీపీఎస్‌ను వినియోగించుకుంటున్నాం. వేటకు వెళ్లి తిరిగి ఒడ్డుకు చేరుకోవడానికి అటు ఇటూ తిరిగి వచ్చే సరికి ఆయిల్ ఖర్చు ఎక్కువ అయిపోయేది. ఈ యాప్‌లోని జీపీఎస్ సాయంతో సులభంగా తీరానికి చేరుకుంటున్నాం. దీంతో రూ. 4వేలవరకు ఆయిల్‌కు పెట్టే ఖర్చులు ఆదా అయ్యాయి.- **కె. శ్రీధర్**

వేటలో మార్పు



సాధారణ వేటకు సాంకేతికత జోడించి మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ యాప్ రూపొందించాం. ఆండ్రాయిడ్ చరవాణిలో ఉచితంగా దీన్ని డౌన్‌లోడు చేసుకోవచ్చు. దీనిని మత్స్యకారులు అందరూ వినియోగించుకోవాలని ఆయా ప్రాంతాల్లో పర్యటించి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. - **శ్రీనివాసరావు, స్వామినాథన్ ఫౌండేషన్ ప్రతినిధి**

వచ్చే నెల 13న నదుల పరిరక్షణపై సదస్సు

పటమట(విజయవాడ), న్యూస్‌టుడే: కుంచించుకుపోతున్న నదులను సంరక్షించేందుకు దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా సెప్టెంబరు 13వ తేదీన విజయవాడలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈశా ఫౌండేషన్ విజయవాడ అధికార ప్రతినిధి వి.జోగులాంబ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం విజయవాడలోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు, ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ కన్యాకుమారి నుంచి కాశ్మీరం దాకా 16 రాష్ట్రాల మీదుగా స్వయంగా కారు నడుపుకుంటూ ర్యాలీలో పాల్గొంటారన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 21 ప్రధాన నగరాల్లో ముఖ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నదుల పరిరక్షణ ఉద్యమానికి తమ సహకారం అందిస్తామని, ఉద్యమంలో పాల్గొంటామని సీఎం చంద్రబాబు నాయుడుతో సహా పదమూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ అంగీకారం తెలిపాయన్నారు. ఈ ర్యాలీని కొయంబత్తూరులో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ సెప్టెంబరు 3న లాంఛనంగా ప్రారంభిస్తారని, అక్టోబరు 2న ర్యాలీ ముగుస్తుందన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 80009 80009 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా నదుల పరిరక్షణకు ఒక సమగ్ర పాలసీని రూపొందించేందుకు కోట్లాది మంది ప్రజల సహకారాన్ని ఈశా ఫౌండేషన్ పొందుతోందన్నారు. సమావేశంలో ఈశా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఈశా ఫౌండేషన్ సభ్యులు

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ జిమ్నాస్టిక్ పోటీలకు జిల్లా జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులో త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14, 17 బాలబాలికల జిమ్నాస్టిక్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును బుధవారం మొగల్రాజపురంలోని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ జిమ్నాజియమ్ హాలులో ఎంపిక చేశారు. జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక పోటీల్లో పలువురు క్రీడాకారులు పాల్గొనగా.. స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి కె.శకుంతలాదేవి పర్యవేక్షణలో శాయ్ జిమ్నాస్టిక్ కోచ్ పి.అంజనాదేవి, జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, అధ్యక్షుడు సీహెచ్‌సుధాకర్, కమిటీ సభ్యులు హాజరై జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఎంపిక పోటీల అనంతరం తుది జట్టును వెల్లడించారు.

★ బాలికల జట్టులో ఎస్.ఐశ్వర్య, ఎస్.ప్రగ్న, కె.సూర్యకళ, ఎం.నాగలక్ష్మీలలితాదేవి, ఎం.కీర్తన, బాలుర జట్టులో ఎం.వేణుగోపాల్, ఎస్.ధీరజ్, ఎం.రుష్యేంద్ర్‌రెడ్డి ఎంపికయ్యారు.



జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-14, 17 జిమ్నాస్టిక్ జట్లకు ఎంపికైన క్రీడాకారులు

ఆలిండియా రైల్వే అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా

విజయవాడ క్రీడలు: ఇటీవల తమిళనాడు రాష్ట్రం తిరుచ్చిలో నిర్వహించిన ఆలిండియా ఇంటర్ డివిజనల్ రైల్వే అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన బెజవాడ డివిజన్ అథ్లెట్లను బుధవారం డీఆర్‌ఎం ఆర్.ధనుంజయులు తన ఛాంబరులో ప్రత్యేకంగా అభినందించారు. 'ఫాస్టెస్ట్ మాన్ ఆన్ ఇండియన్ రైల్వేస్'గా ప్రశంసలందుకున్న మణికందరాజ్‌తో పాటు పతకాలు సాధించిన మహిళా అథ్లెట్లు కార్తీక, అఖిల, సౌమ్యలను కూడా ఆయన అభినందించారు. వీరంతా ఈ నెల 25 నుంచి చెన్నైలో జరిగే భారత రైల్వే అథ్లెటిక్ జట్టు శిక్షణ శిబిరంలో పాల్గొంటారని వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎస్.అర్జునరావు వివరించారు. శిక్షణ శిబిరం అనంతరం చెన్నైలో అక్టోబరులో జరిగే జాతీయ ఓపెన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. డీఆర్‌ఎంతో పాటు ఏడీఆర్‌ఎం కె.వేణుగోపాలరావుతదితరులు భారత రైల్వే అథ్లెటిక్ జట్టుకు ఎంపికైన బెజవాడ డివిజన్ అథ్లెట్లను అభినందించారని తెలిపారు.

హాయ్! బుజ్జీ!!

కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...

చుకుచుకు కాదు... రయ్ రయ్!



1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మోనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్ఆర్ కింగ్డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్‌స్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు

– గౌతమ బుద్ధుడు

చిలిపి ప్రశ్న

రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?



నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్



కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం	V ☐ ☐	5. పెళ్లి	V ☐ ☐
2. గెలుపు	V ☐ ☐	6. అమ్మకం	V ☐ ☐
3. ఖరీదు	V ☐ ☐	7. నమ్మకం	V ☐ ☐
4. ఆశ్చర్యం	V ☐ ☐	8. పద్ధతి	V ☐ ☐

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు



గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:

9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6

ఎందుకు? ఏమిటి? ఎలా?

గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ



జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

ఆదిత్య దర్శనం

● అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి గురువారం వేకువజామున 5 గంటలకు సుప్రభాత సేవ, అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాల భోగం, నిత్యార్చనలు ● ఉదయం 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం ●7.30 నుంచి 11.30 గంటల వరకు అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన ● ఆలయ పరివార దేవతల్లో ఒకరైన కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు ● నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు గురుగ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు ● మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్యాన్నదానం ● ఒంటి గంట నుంచి స్వామికి మహారాజ భోగం ● మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామివారి పవళింపు సేవ ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మహా హారతి ● రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ

– న్యూస్‌టుడే, అరసవల్లి

శ్రీకూర్మంలో నేటి పూజలు

● గురువారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజ భోగం, సర్వదర్శనం ● సాయంత్రం 7:30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశాసనం ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ

–న్యూస్‌టుడే, శ్రీకూర్మం (గార)

శ్రీముఖలింగేశ్వర దర్శనం

గురువారం వేకువజామున 5 గంటలకు సుప్రభాతసేవ, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం, ఆ సమయంలో శివపంచాయతన ఉన్న లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అన్నభోగం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కవాటబంధనం, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం, సాయంత్రం 5.30 గంటలకు నీరాజనం, సాయంత్రం 6 గంటల నుంచి లక్ష్మీ సహస్రనామ స్తోత్ర పారాయణం, క్షీరాన్నభోగం, మంత్ర పుష్పం, రాత్రి 8 గంటలకు పవళింపుసేవ.

–న్యూస్‌టుడే(శ్రీముఖలింగం), జలుమూరు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'దొండకాయ పల్లీ ఇగురు' మీచేతి వంట 'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు', జస్ట్ ఎ మినిట్ 'క్యాప్సికం ఫ్రిట్టర్స్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెంలో పరవళ్లు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **కాబోయే అల్లుడు** (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: **హంతకులొస్తున్నారు జాగ్రత్త!** (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: **ఆడుతూ పాడుతూ...** (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **జీవితమే ఒక సినిమా** (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **రామరాజ్యం** (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, ఉ.8.00, రా.9:00: **బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడొ క్రేప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, ఉ.10.00: **పిండివంటలు, ప్రసాదాలు** – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, ఉ.11.00, రా.10.45: **గోరు ముద్దలు** – పన్నీర్ మఖనీ రైస్, ఉ.11.15, రా.8:30: **డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం)** – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, ఉ.11.30, రా.8:00: **గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, మ.12.00: **టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: **మమ్మీస్ కిచెన్** – బెల్లం రవ్వ హల్వా, మ.12.30, రా.8.45: **"కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, మ.12.45: **సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్రీ, మ.1.00, రా.7.00: **వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: **చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, మ.1.45, రా.7.30: **పెరటి రుచులు**, మ.2.15, రా.10.30: **డిజైనర్ డిష్** – పన్నీర్ టమాటో మసాలా, మ.2.30: **చోటా షెఫ్** – పొటాటో క్యాబేజి బాల్స్, మ.3.30: **భళా మిస్టర్ బ్రహ్మచారి** – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, మ.5.15: **స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి,

భక్తి TV

09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

జీ తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

మా

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: **గోలీమార్**.

వంగ సాగులో మెలకువలు

వంగ పంటను సంవత్సరంలో అన్ని సీజన్లలో సాగు చేయవచ్చు. మేలైన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలు సక్రమంగా పాటిస్తే అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చని నరసాపురం డివిజన్ ఉద్యాన శాఖాధికారిణి జి.విజయలక్ష్మి తెలిపారు.

వంగ సాగును వర్షాకాలంలో జులై, ఆగస్టు నెలల్లో, శీతాకాలంలో నవంబరు, డిసెంబరు నెలల్లో, వేసవిలో ఫిబ్రవరి, మార్చి మొదటి వారంలో నాటవచ్చు. నేలను నాలుగైదు సార్లు బాగా దున్ని చదును చేయాలి. వర్షాకాలం పంటకు బోదెలు, కాలువలు ఏర్పాటు చేయాలి. ఒక ఎకరానికి శీతాకాలం, వేసవికాలం పంటకు 40 చదరపు మీటర్ల నారుమడి అవసరం. సూటి రకాలకు 250 గ్రా., సంకర రకాలకు 150 గ్రా. విత్తనాలు అవసరం. ప్రాంతీయ మార్కెట్లో వినియోగదారుల అభిరుచిని బట్టి వంగలో రకాలను ఎంపిక చేసుకోవాలి. కోస్తా ఆంధ్ర ప్రాంతానికి ముఖ్యంగా భాగ్యమతి, పూసా పర్పుల్ లాంగ్, పూసా పర్పుల్ క్లస్టర్, పూసా క్రాంతి, గులాబీ రకాలు అనువైనవి. సంకరజాతి రకాల్లో.. ఉదారంగులో గుండ్రటి రకాలైన మహికో, రవయ్య, మహికో హైబ్రిడ్-6, మహికో హైబ్రిడ్ నెం.2, నెం.54, ఉత్కర్ష, మోహిని,



అగొరా, సంజు, మ్యూ-మ్యూ రకాలు మేలైనవి.

సమగ్ర సస్యరక్షణ: పురుగు ఆశించిన కాయలు, కొమ్మలను తుంచి నాశనం చేయాలి. అంతర పంటలుగా బంతి, ఉల్లి, వెల్లుల్లి వేసుకోవాలి. లింగాకర్షణ బుట్టలు ఎకరానికి నాలుగు చొప్పున పెట్టాలి. తల నత్త ఆశించిన కొమ్మలను పురుగు ఆశించిన ప్రాంతం నుంచి ఒక అంగుళం కిందికి తుంచి నాశం చేయాలి. సాగులో అల్లిక రెక్కల పురుగులను మొక్కకు 2 చొప్పున పంట పెరిగే దశలో విడుదల చేయాలి. బి.టి. మందులను లీటరు నీటికి ఒక గ్రాము చొప్పున కలిపి పూత దశలో పిచికారి చేయాలి. ఎకరాకు 200 కిలోల చొప్పున వేపపిండి దుక్కిలో వేయాలి. బాక్టీరియా ఎండు తెగులున్న ప్రాంతాల్లో ఎకరాకు 6 కిలోల చొప్పున బ్లీచింగ్ పౌడి ఎకరాలో చల్లుకోవాలి. ట్రయికోడెర్మా విరిడి కల్చర్‌ను ఎకరాకు 2-3 కిలోల చొప్పున దుక్కిలో వాడాలి. అయితే కిలో ట్రయికోడెర్మా విరిడి కల్చర్‌ను 10 కిలోల వేపపిండి, 90 కిలోల పశువుల ఎరువుతో కలిపి 10-15 రోజులు నీడలో ఉంచి, అప్పుడప్పుడు నీరు చల్లుతుంటే ఈ శిలీంధ్రం వృద్ధి చెందుతుంది. దీని వాడకం ద్వారా భూమి నుంచి వ్యాప్తిచెందే ఎండు, కుళ్లు తెగుళ్లను నివారించవచ్చు. రసం పీల్చు పురుగులు ఆశించకుండా ఎకరానికి 10 కిలోల చొప్పున కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలి. 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా థియోడికార్బ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేసి కాయతొలుచు పురుగులను నివారించుకోవాలి. పంట పూత, కాయ దశలో 2,4-డి (10 మిల్లీ గ్రాములు లీటరు నీటికి) లేదా నాఫ్తలిన్ ఎసిటిక్ ఆమ్లం (ఎన్ఎఎ) 1 మి.లీ. 5 లీటర్ల నీటికి కలిపి, 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేస్తే 15-20 శాతం అధికోత్పత్తి వచ్చే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, నరసాపురం (గ్రామీణ)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు

కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకోవాలని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.చిట్టిబాబు తెలిపారు.

★ మొక్క మొలకెత్తిన 10-40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది.
★ దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి.
★ ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.
★ కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.
★ లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వ ఎండిపోతుంది. మొవ్వ చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.
★ కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

★ పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.
★ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.
★ పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

భవనాల కింద 'సారమెంత'?

ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు, పొందూరు మండలాల్లో తరచూ భూమి కంపిస్తోంది. ఈ నెల 17న ఎచ్చెర్ల, పొందూరు ప్రాంతాల్లో స్వల్పంగా భూమి కంపించింది. భవనాలు ప్రకంపనలకు గురయ్యాయి. దీంతో స్థానికులు హడలిపోయారు. కొన్నాళ్ల కిందట రాజాం, శ్రీకాకుళం తదితర పట్టణాల్లోనూ భూమి కంపించింది. ఈ సమయాల్లో భవన నిర్మాణాల్లో చిన్నపాటి తేడాలున్నా భవనం మొత్తం కుప్పకూలుతుంది. ముఖ్యంగా పునాదుల స్థాయిలో మట్టి సారానికి అనుగుణంగా నిర్మాణం లేకపోతే అంతే. చిన్నపాటి ప్రకంపనలకు భవనాలు దెబ్బతినే ప్రమాదముంది. ఇప్పటికైనా ప్రజలు కళ్లుతెరవాలి.

–న్యూస్‌టుడే, రాజాం




- పరీక్షలు నిర్వహించకుండానే నిర్మాణాలు
- సామర్థ్యానికి మించి అంతస్తులపై అంతస్తులు
- భూకంపాలు, ఇతర సమయాల్లో తీవ్రముప్పే
- భూసార పరీక్షలపై కనీస అవగాహన కరవు

● భూసార పరీక్షల ఆధారంగా భవనాలు నిర్మించాలి. భూసారం ఒక్కోచోట ఒక్కోలా ఉంటుంది. నేలల్లోనూ రకాలు ఉంటాయి. కొన్నిచోట్ల ఎర్ర మట్టి, మరికొన్ని చోట్ల నల్లమట్టి, మరికొన్ని చోట్ల కంకర ఇలా రకరాలుగా భూమిలో పొరలు ఉంటాయి. అంతస్తులు, వాటి సామర్థ్యం ఆధారంగా మట్టి పరీక్షలు నిర్వహించుకోవాలి. అన్నిరకాలుగా బాగుందంటేనే ముందడుగేయాలి. లేదంటే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి. బహుళ అంతస్తుల నిర్మాణాల్లో ఇది తప్పనిసరి. క్షేత్రస్థాయిలో మాత్రం పరీక్షలే నిర్వహించడం లేదు.

● నిర్మాణం చేపట్టాలంటే అధికారుల అనుమతి తప్పనిసరి. ఈసమయంలో కేవలం ప్లాను ఉందా? లేదా అన్న విషయంపైనే దృష్టి పెడుతూ భూసారం, డిజైనింగ్‌లో లోపాలు, నాణ్యతా ప్రమాణాలు అసలు పట్టించుకోవడం లేదు. భూసార పరీక్షలు నిర్వహించకుండా సామర్థ్యానికి మించి నిర్మాణాలు చేపడితే ఏమాత్రం భూమిలోకి కుంగినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

నిర్మాణం ఏదైనా భూసార పరీక్షలు చేయించాలి. ముందు మనం ఎన్ని అంతస్థులు నిర్మిస్తున్నామన్నది చెబితే సంబంధిత భూమిలో ఎంత లోతులో మట్టి తీసి పరీక్షలు చేయాలన్నది నిపుణులు నిర్ణయిస్తారు. సాధారణంగా జీ+2 నిర్మాణాలకు 2.5 మీటర్లు లోతు గొయ్యి తీసి మట్టిని సేకరించాల్సి ఉంటుంది. ఒక నాలుగు ఇంచీల జీఐ పైపులో మట్టి సేకరించి ల్యాబ్‌లో దీన్ని పరీక్షిస్తారు. బేరింగ్ సామర్థ్యం ఇతర వాటి ఆధారంగా మట్టి సారాన్ని గుర్తిస్తారు. స్టాండర్డ్ పెనట్రేషన్ టెస్ట్ (ఎస్‌టీపీ), సేఫ్ బేరింగ్ కెపాసిటీ (ఎస్‌బీసీ) వంటి పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో బోర్‌హోల్ వేసి 15 మీటర్లు లోపల మట్టిని కూడా తీసి పరీక్షించాల్సిన అవసరం ఉంటుంది. ఈ పరీక్షలన్నీ నిర్వహించి సంతృప్తి ఫలితాలు వచ్చిన తరువాత నాణ్యమైన మెటీరియల్‌తో నిర్మాణాలు చేపడితేనే సురక్షితమన్నది భవన యజమానులు గుర్తించడం లేదు. నిర్మాణం అంటే చాలు మున్సిపాల్టీలో ప్లాను పెట్టామా, అనుమతి వచ్చిందా? నిర్మాణాలు పూర్తి చేశామా అన్నదానిపైనే దృష్టి సారిస్తున్నారు. తప్ప ఇతర విషయాలను పట్టించుకోవడం లేదు. వాస్తవానికి ఆపార్ట్‌మెంట్లుకు బిల్డింగ్ స్ట్రక్చర్ ఇంజినీర్ బాగుందని సర్టిఫికెట్ చేస్తేనే మున్సిపాల్టీలు తాగునీరు, విద్యుత్తు, ఇతర సౌకర్యాలకు అనుమతి ఇవ్వాలన్న నిబంధన ఉంది. దీని అమలుపైనా భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.



పేకమేడలా.. అంతస్తులా?

కొన్ని సమయాల్లో భారీ నిర్మాణాలు పేకమేడల్లా కూలిపోవడం చూస్తుంటాం. ఇటీవల విజయవాడలో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోనూ ఇదే తరహా ఘటనలు జరిగి పలువురు మృత్యువాత పడ్డారు. దీనికి కారణం భూసార పరీక్షలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టకపోవడమేనని నిపుణులు తేల్చారు. జిల్లాలో బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఒకప్పుడు శ్రీకాకుళం నగరానికే పరిమితమైన అపార్టుమెంట్లు.. ఇప్పుడు చిన్న పట్టణాలకు విస్తరించాయి. ఆపత్కాల సమయంలో ఇవి తట్టుకోలేక పోతే? పేకమేడలా కూలిపోతే ఆస్తి నష్టం దేవుడెరుగు? ప్రాణ నష్టాలు జరిగితే.. ఇది ఊహకే భయానకంగా అనిపిస్తోంది.

అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేస్తున్నారా?

అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసే వారు కొన్ని నాణ్యత పరీక్షలు చేయించుకోవడం మేలు. న్యాయపరంగానూ చిక్కులు లేకుండా చూసుకోవాలి. భూసార పరీక్షలు నిర్వహించారా? ఎన్ని అంతస్థులకు యోగ్యమని చెప్పారు, ఎన్ని నిర్మించారు? నిర్మాణాల్లో ఏఏ మెటీరియల్ వాడారు? వాటిని ఎక్కడ కొనుగోలు చేస్తారు? స్థలానికి సంబంధించిన డ్యాక్యుమెంట్లు అన్నీ ఉన్నాయా? నిర్మాణ సమయంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్మాణాలు పూర్తయ్యాయా? ఇతర వాటిని పరిశీలించుకోవాలి. అవన్నీ బాగుంటేనే ప్లాట్లు తీసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కొనుగోలు దారులు డిజైన్ తెలుసుకోకుండానే కొనుగోలు చేస్తున్నారు. బిల్డర్లు డిజైన్లు ఇవ్వడం లేదు. లోపల ఏ మెటీరియల్ వాడుతున్నారో స్పష్టం చేయడం లేదు. ఇవన్నీ కొనుగోలు దారులకు చిక్కులు తెచ్చేవే.



నిర్మాణం పూర్తయినా కూడా..

నిర్మాణాలు పూర్తయినా పరీక్షలు చేయించుకోవచ్చు. 'రీబౌండ్ హామెర్ టెస్ట్, ఆల్ట్రా సోనిక్ పల్స్, వెవాసిటీ టెస్ట్, రీబార్ లొకేటర్ టెస్ట్ వంటివి చేయించుకునే వీలుంది. వీటి ద్వారా కాంక్రీట్‌లో ఎన్ని బార్లు ఉన్నాయి? యడామీటర్ ఎంత? స్టీలు, కాంక్రీట్ నాణ్యత వంటి విషయాలను సైతం తెలుసుకోవచ్చు. సెల్లార్‌లలో షేర్ వాల్, బ్రేసింగ్ తప్పనిసరిగా చేస్తే కొంత వరకు భవనానికి అదనపు బలం వస్తుంది. నిర్మాణాల్లో కాలమ్-బీమ్‌ల కింద నుంచి పైవరకు ఒకే బార్ ఉండకూడదు. బార్లను ఒకే కూడలిలో కలపకూడదు. తుప్పు పట్టిన ఇనుము, సముద్రపు ఇసుక వినియోగించకూడదు. ఇనుము తెచ్చిన వెంటనే వినియోగించాలి. సిమెంట్ కూడా ఇంతే. తయారైన 90రోజుల్లోపు వినియోగిస్తేనే దీని నాణ్యత బాగుంటుంది. ఆ తరువాత వాడకుండా ఉండడమే మంచిది. ఇవి పాటించిక పోతే కాంక్రీట్ నాణ్యత దెబ్బతింటుంది. లిఫ్ట్ చుట్టూ షేర్‌వాల్ నిర్మిస్తే భవనానికి భద్రత ఉంటుంది. అపార్ట్‌మెంట్లులో డిజైన్లు తీసుకొని థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లుతో చెక్ చేయంచుకోవాలి.



అప్పుడు భవనం కూలుతుంది!

ప్రభుత్వం ద్వారా చేపట్టే ప్రతి భవనాలకు పరీక్షలు చేయిస్తుంటారు. ముఖ్యంగా గృహాలకు సంబంధించి పరీక్షలు తప్పనిసరి. శ్రీకాకుళం నరంలోని పాత్రునివలస సమీపంలో నిర్మిస్తున్న నిర్మాణ సముదాయానికి పరీక్షలు నిర్వహించాం. బాగుందని తేలిన తరువాతే ప్రారంభించాం. ప్రైవేటు నిర్మాణాలకు భూసార పరీక్షలు చేయించుకోవాలి. కొన్ని చోట్ల నిర్మాణాలు కూలిపోవడానికి భూసార పరీక్షలు చేయక పోవడమే కారణం. భూమి అంతా ఒకేలా ఉండదు. పరీక్షించిన చోట మాత్రమే బాగుండి మిగిలిన చోట బాగో లేకపోతే పిల్లర్లు కిందకు దిగే ప్రమాదం ఉంది. అంత బరువులో ఒక్క అంగుళం ఒరిగినా భవనం కూలిపోతుంది.

–బీవీ రమణమూర్తి, ఏపీ టిడ్కో ఈఈ, శ్రీకాకుళం



భూసారం పెంచొచ్చు

భవనం బరువును తట్టుకొనే సామర్థ్యం భూమిలో లేకపోతే దాన్ని పెంచే వీలుంది. ఇందుకు కొన్ని మెటీరియల్స్ ఉన్నాయి. నిర్మాణాల్లోనూ హబ్ ఆకారంలో పుటింగ్‌లు మార్చడం వల్ల అనుకున్న లక్ష్యాలు సాధించొచ్చు. సముద్రతీరం, తదితర ప్రాంతాల్లో భూసారం లూజుగా ఉంటుంది. అంటే ఎంత తవ్వినా కిందుకు వెళ్లిపోతుంటుంది. ఇలాంట చోట్ల పైల్ ఫౌండేషన్ విధానం అమలు చేసుకోవచ్చు. ఇలా ఏ నిర్ణయం అమలు చేయాలన్నా ముందు భూసారం పరీక్షలు నిర్వహించి ఫలితాలు వస్తేనే సాధ్యమవుతుంది.

–డా. జి.వెంకటరావు, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, జీఎమ్మార్‌ఐటీ, రాజాం

చట్టాలపై విద్యార్థులు అవగాహన పొందాలి

శ్రీకాకుళం లీగల్, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే చట్టాలపై కనీస అవగాహన కలిగిఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యామలాదేవి పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ మంచిదికాదని.. విద్యార్థులు దాని జోలికి పోవద్దన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు శ్యామలాదేవి బహుమతులు అందజేశారు.



వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి

14 మంది విద్యార్థులకు స్వర్ణపతకాలు

తంపటాపల్లి(పాలకొండ గ్రామీణం), న్యూస్‌టుడే: జాతీయస్థాయి చిత్రలేఖనపోటీల్లో తంపటాపల్లి విద్యార్థులు స్వర్ణపతకాలు కైవసం చేసుకున్నారు. ఇటీవల చిత్తూరులో జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. 14 మంది విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులు అనిత, వి.మనీషా, పి.సాయిలక్ష్మి, కె.ఐశ్వర్య, బి.భవాని, సీహెచ్ మేఘన, ఎ.పూర్ణచంద్రరావు, సీహెచ్ సాయి, జహంగీర్‌నాయుడు, నాయుడుదొర, డిల్లీశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, హిమజ, వి.సూర్యకుమారిలను బుధవారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలకు పేరుతీసుకువచ్చిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు గొర్లె మురళీకృష్ణతోపాటు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చందకజగదీష్, మాజీ సర్పంచి వంజరావు ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయిని చౌదరి లీలావతి కుమారి, పాఠశాల అధ్యక్షులు కె.అప్పారావు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.బావాజీనాయుడుతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల బంద్‌కు మద్దతు

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు విద్యార్థి సంఘాలకు లేదని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. బుధవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒకవేళ ఏదైనా తప్పు జరిగితే దానికి బాధ్యులు ఎవరో తెలుసుకుని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి తప్ప, విద్యార్థి సంఘాల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని వారు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల ఆందోళనకు పూర్తి మద్దతు తెలుపుతూ గురువారం నాటి బంద్‌లో భాగస్వాములవుతున్నట్లు ప్రైవేటు ఇంజినీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘాల ప్రతినిధులు దుప్పల వెంకటరావు, జామి భీమశంకరరావు, సురంగి మోహనరావు వెల్లడించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (అపుస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.వెంకటరావు, పి.శ్రీకాంత్‌లు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు, అసాంఘిక శక్తుల నుంచి ప్రైవేటు విద్యాసంస్థలకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల కూడలి నుంచి పొట్టి శ్రీరాముల కూడలి వరకు మౌన నిరసన ప్రదర్శనను చేపడుతున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో పలు ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు